జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 253 విశాఖపట్నం | శనివారం 13 మే 2023 | 8 పేజీలు | వెల : 5.00

## ఎన్నికలే లక్ష్యంగా ఏపీలో హీటెక్కిన రాజకీయం..

## పోటాపోటీగా విమర్శలు, ప్రతి విమర్శలు

# 'పొత్తు'లపై.. కత్తులు దూస్తున్న నేతలు..!



వచ్చే ఎన్నికలే లక్ష్యంగా ఆంధ్ర ప్రదేశ్‌లో రాజకీయం వేడెక్కుతోంది. పొత్తులపై ఒకరు మాట్లాడుతుంటే.. పార్టీల కలయికపై అధికారపక్షం విరుచుకు పడుతోంది. ఇప్పటికే చంద్రబాబు రైతులను పరామర్శించడం పేరుతో జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఇదే సమయంలో పొత్తులపై పవన్ కల్యాణ్ మాట్లాడటం వాడీవేడీ చర్చను రాజేస్తోంది. బీజేపీకి మిత్రపక్షంగా ఉన్నారు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్. అయినప్పటికీ ఆయన చూపు ఎక్కడుందో? ఆయన ఎవరితో పొత్తు కోరుకుంటున్నారో..? పవన్ కల్యాణ్ మాటలు చెప్పకనే చెబుతున్నాయి. పొత్తులపై ముందు నుంచీ పవన్ కల్యాణ్‌ది ఒకటే మాట. వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వనని పదే పదే రిపీట్ చేస్తున్నారు. ఇక విపక్షాల కదలికలను నిశితంగా గమనిస్తున్న అధికార పక్షం.. ధీటుగానే జనాల్లోకి వెళ్తోంది. ఈ అంశంపై కావలి సభలో తీవ్రంగానే స్పందించారు సీఎం జగన్. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లను అస్సలు ఉపేక్షించడం లేదు సీఎం జగన్. గతంలో చంద్రబాబు ఏం చేశారు? వాటివల్ల రైతులకు, ప్రజలకు కలిగిన కష్టాలను ప్రముఖంగా ప్రస్తావిస్తున్నారు. మళ్లీ చంద్రబాబుకు ఓటేస్తే ఏం జరుగుతుందో జనం ఆలోచించాలంటున్నారు సీఎం జగన్.

Invitation
Master keyTV Channel
Jai B Bhoomi News Channel Limited
CIN NO: U74999TG2018PLC128263
GENERAL BODY MEETING
14 May 2023
3.00 pm
Address:
Alluri Seetaramaraju Vignana Kendram
Door No. 29-13-13, Lalita colony,
Daba Garden,Visakhapatnam
Agenda
Electing Board of Directors
DR. K. SIVA BHAGYA RAO IRS-vrs
Chairman Master key tv channel
For Details:
1) P.R. GANDHI - 9392256968, 2) S. SURYANARAYANA - 9246663046



# చుక్కల భూముల చిక్కులకు శాశ్వత పరిష్కారం: జగన్


నెల్లూరు : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలో చుక్కల భూములపై నిషేధం ఎత్తివేస్తూ రైతులకు హక్కు పత్రాలను సిఎం జగన్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. చుక్కల భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించినట్టుగా ఏపీ సీఎం జగన్ చెప్పారు. వేలమంది రైతులకు విముక్తి కల్పించామన్నారు. తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో 2,06,171 ఎకరాల్లోని చుక్కల భూములకు శాశ్వత పరిష్కారం దక్కిందన్నారు. గతంలో అధికారంలో ఉన్న టిడిపి ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చి రైతులను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. చంద్రబాబు రైతులను కోలుకోలేని దెబ్బకొట్టారని.. తమ ప్రభుత్వం రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో చుక్కల భూముల్ని నిషేధిత జాబితా నుండి తొలగించినట్టు చెప్పారు. చుక్కల భూములపై ఇక నుండి రైతులకు అన్ని హక్కులు దక్కుతాయన్నారు. చుక్కల భూముల హక్కులతో బ్యాంకు రుణాలు కూడా తీసుకోవచ్చన్నారు. వారసత్వపు ఆస్తిగా అందించడానికి వెసులుబాటు కూడా దక్కుతుందని సీఎం తెలిపారు. చంద్రబాబు స్క్రిప్ట్ ప్రకారం పొలిటికల్ యాక్షన్ చేస్తున్నారని జగన్ విమర్శించారు. ఎవరి డ్రామా వాళ్ళు ఆడుతున్నారన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు పర్యటిస్తున్నారనే రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని ప్రచారం చేస్తున్నారని సిఎం మండిపడ్డారు. వీళ్లు వచ్చినా, రాకున్నా ఈ నాలుగేళ్లు ఎవరు కొన్నారని సిఎం ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు రైతు బాంధవుల వేషాలు వేసుకున్నారన్నారు. చంద్రబాబుకు ఓటు వేస్తే సంక్షేమ పథకాలు ఆగినట్టేనని సిఎం జగన్ చెప్పారు. బాబు సర్కార్ వస్తే ప్రస్తుతం రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు నిలిచిపోతాయన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మే ప్రభుత్వం తమదన్నారు. అందుకే చుక్కల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించినట్టుగా జగన్ వివరించారు. గతంలో అవనిగడ్డ నియోజకవర్గంలో రైతుల సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో భూసర్వే వేగంగా జరుగుతోదన్నారు. ఇప్పటికే 2వేల గ్రామాల్లో భూ సర్వే పూర్తి చేశామని.. భూ హక్కు పత్రాలు కూడా వేగంగా ఇస్తున్నామన్నారు. ఈ నెల 20న 2వేల గ్రామాల్లో భూహక్కు పత్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఆర్బీకేల ద్వారా రైతులకు ఎన్నో సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. దళారీ వ్యవస్థ లేకుండా చేసి రైతులకు మేలు చేశామని తెలిపారు.

# సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాలు విడుదల



ఢిల్లీ: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) 10వ తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. శుక్రవారం మధ్యాహ్నం సీబీఎస్ఈ బోర్డు వీటిని విడుదల చేసింది. ఫలితాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులు cbseresults.nic.in, cbse.gov.in వెబ్‌సైట్‌ల ద్వారా తమ ఫలితాలను తెలుసుకోవచ్చు. ఈ ఏడాది ఫిబ్రవరి 15వ తేదీ నుంచి మార్చి 21వ తేదీ వరకు సీబీఎస్ఈ 10వ తరగతి పరీక్షలు జరిగాయి. దేశవ్యాప్తంగా దాదాపు 19 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాశారు. ఈ ఏడాది మొత్తం ఉత్తీర్ణత 93.12 శాతంగా ఉందని బోర్డు తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే మెరుగ్గా ఉన్నట్లు వెల్లడించింది.

# అంతిమంగా గెలిచేది, నిలిచేది అత్యున్నతమైన రాజ్యాంగమే: చంద్రబాబు



తణుకు: ఏపీలో రోడ్‌షోలు, బహిరంగ సభలను కట్టడి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 1ను హైకోర్టు కొట్టేసిన విషయం తెలిసిందే. జీవో కొట్టేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును టిడిపి అధినేత చంద్రబాబు స్వాగతించారు. ఈ మేరకు ట్విటర్ వేదికగా స్పందిస్తూ.. "ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై ప్రజలు, ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు గొంతెత్తకుండా చేయాలనే జీవో నంబర్ 1 తీసుకొచ్చారు. దేశంలో అంతిమంగా గెలిచేది, నిలిచేది అత్యున్నతమైన రాజ్యాంగమే. వైఎస్ జగన్ లాంటి నాయకులు వస్తారని ఆనాడే ఊహించిన మేధావులు.. భారత రాజ్యాంగంలో పౌరుల ప్రాథమిక హక్కులకు రక్షణ కల్పించారు. ప్రజాస్వామ్యమే ఉన్నతమైనది. అధికారం తెచ్చిన అహంకారం, నియంత ఆలోచనలు దాని ముందు నిలబడవు" అని హైకోర్టు తీర్పుతో మరోసారి తేలిందని చంద్రబాబు తెలిపారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి
కాన్స్టిట్యూషన్ ద్వారా వచ్చిన హక్కుతో
కుల నిర్మూలనలో భాగంగా
కులాల పేరు మార్పు చేయమని
అడిగిన, 30రోజుల్లో
కులం పేరును మార్పు చేస్తుంది.
పూలే అంబేడ్కర్
రాజ్యాధికార సమితి

## శివాలయం కోసం రెండు సార్లు కాశీకి వెళ్లిన కొల్లా యుగంధర్



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ళ మండలం తొండపి గ్రామంలో శివాలయం కోసం రెండుసార్లు కాశీకి వెళ్లి వచ్చిన తొండపి గ్రామ యువకుడు కొల్లా యుగంధర్. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ పూర్వం తొండపి గ్రామంలో పెద్దలు అమరావతి సమీపాన కృష్ణా నది తీరంలో లభించిన అందమైన రాతికి ఒక ఆకృతి ఇచ్చి ప్రతిష్టించారు,, ప్రస్తుతం కాశీ నుంచి మరకత లింగం తీసుకుని వచ్చాము పది రోజులు అక్కడే ఉండి శ్రద్ధ శక్తులతో చేపించాము తనతో పాటు రాయిడి పూర్ణయ్య,, కోంద్రు హనుమంతరావు,, బెల్లంకొండ భీమేశ్వరరావు (పూజారి) కాశీకి వచ్చారని గంటలు ఉత్సవ విగ్రహాలు శివలింగం మొదటిసారి వెళ్లి తీసుకొచ్చాను అనే ఆయన తెలిపారు. రెండవసారి ఏప్రిల్ 30వ తారీకు వెళ్లి స్వామి వారికి అభిషేకం చేయడం కోసం ఒక్కడినే వెళ్లి గంగానది పుష్కర నీళ్ళు తీసుకొచ్చానని తెలిపారు ఎన్నో జన్మల పుణ్యఫలం కాశీకి వెళ్లి శివలింగం తీసుకొచ్చే అదృష్టం నాకు రాయిడి పూర్ణయ్య,, కోంద్రు హనుమంతరావు,, ఆలయ పూజారి భీమయ్యకి దక్కిందని తెలిపారు.

## రైతు భరోసా బెనిఫిషియరీ జాబితాను ప్రదర్శించిన గ్రామ వ్యవసాయ సహాయకులు మస్తాన్



నందిగామ మే 12 ప్రజా పాలన ప్రజలది మండల ప రిధిలోని కేతవీరునిపాడు గ్రామంలో రైతు భరోసా కేం ద్రం నందు గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్కే మ స్తాన్ రైతు భరోసా అర్హుల జాబితాను తనిఖీ నిమిత్తం ప్రదర్శించడమైనది 2023-24 సంవత్సరమునకు సంబంధించిన అర్హుల జాబితాను సామాజిక తనిఖీ నిమిత్తం ప్రదర్శించటం జరిగింది. గ్రామం లోని రైతు లంతా కూడా రైతు భరోసా బెనిఫిషరీ లిస్ట్ చూసుకొ ని రైతు భరోసాకి సంబంధించిన అర్హుల జాబితాలో ఏమైనా మార్పులు, చేర్పులు,సవరింపులు, తొలగిం పులు మరియు ఇతర అభ్యంతరాలు ఎమైన వుంటే 2023 సం మే నెల 15 నుండి 18వ తేదీ లోపు తె లి యజేసిన గ్రీవెన్స్ నందు మార్పులు, చేర్పులకు అవ కాశం కలదని గ్రామంలో రైతులకు తెలిపారు.

## బాప్ గార్డు మిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే మొండి తోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల మే 12 ప్రజాపాలన ప్రతినిధి కంచికచర్లకి కీసర టోల్ ప్లాజా వారు బాప్ గార్డ్ మిషన్ ను కంచి చర్ల పంచాయతీకి అందజేశారు ఈ మిషన్ రూ.17.4 లక్షలతో కొనుగోలు చేసిన అందించారనిసామాజిక బాధ్యతగా సియస్ఆర్ నిధులతో కంచికచర్ల పారి శుధ్య మెరుగుదలకు బాప్ గార్డు మిషన్ ను అందిం చిన స్వర్ణ టోల్ ప్లాజా యాజమాన్యాన్ని ఎమ్మెల్యే డా క్టర్ మొండితోక జగన్ మోహన్ రావుఅభినందించా రుఈ కార్యక్రమంలో ఎంపీపీ మలక్ బ షీర్, వైస్ ఎం పీపీలు బండి మల్లికార్జునరావు, కర్ల రా మకృష్ణ, ఈవో రవికుమార్, స్వర్ణ టోల్ వేస్ మేనేజర్ రాజారావు, స్థా నిక వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవం



నందిగామ మే 12 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ ప రిధిలోని కెఎంఆర్ యూనివర్సల్ హాస్పిటల్ నందు అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవాన్ని ఘనంగా ని ర్వ హించారు ఈ కార్యక్రమం ఆసుపత్రి డైరెక్టర్ కే మహీం ద్ర ఆధ్వర్యంలో కేకును కట్ చేసి నర్సింగ్ దినోత్స వా న్ని హాస్పిటల్ నర్సులతో నిర్వహించారు. ఈ కార్యక్ర మంలోఆసుపత్రి నర్సులు సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు

## తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర సందర్భంగా సారె సమర్పణ

### శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి ప్రతినిధి: లితిరుపతి తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు కలిసి తాతయ్యగుంట గంగమ్మ తల్లికి తిరుపతి శాసనసభ్యులు భూమన్ కరుణాకర్ రెడ్డి గారు చేతుల మీదుగాలి లితాతయ్యగుంట గంగమ్మ తల్లికి సమర్పించారు. వీరికి దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ గోపి యాదవ్ మరియు దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు పట్టు వస్త్రాలు శిరస్సుపై ఉంచుకొని ఊరేగింపుగా తీసుకువెళ్లి ఆలయంలోని తాతయ్యగుంట గంగమ్మ తల్లికి సాంప్రదాయ పద్ధతిలో పట్టు వస్త్రాలు సమర్పించారు.. తాతయ్యగుంట గంగమ్మ తల్లి దేవస్థానం అర్చకులు వెద పండితులు విశేష పూజలు జరిపి పట్టు వస్త్రాలను శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లిలి లిఅమ్మవార్లకు అలంకరించి విశేష పూజలు జరిపారు. అనంతరం శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి అమ్మవార్లకు జాతర సందర్భంగా పురస్కరించుకొని పట్టు వస్త్రాలు సమర్పించే భాగ్యం లభించడం తమ పూర్వజన్మ సుకృతం అని దేవస్థానం చైర్మన్ అంజూ రు శ్రీనివాసులు అన్నారు. ఎంతో విశిష్ట క్షేత్రమైన శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి అమ్మవార్ల పాల్గొనడం అదృష్టం అన్నారు. అమ్మ వార్లు కృప కటాక్షాలు ప్రజలందరికీ లభించాలని అందరూలి లిసుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారులి. ఈ కార్యక్రమంలో తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, పాలగిరి ప్రతాప్ రెడ్డి, ఎస్ కే బాబు, శ్రీకాళహస్తి పాలక మండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, లక్ష్మి,ప్రత్యేక ఆహ్వానిత బోర్డు సభ్యులు జూలకంటి సుబ్బారావు, శ్రీదేవి, మరియుపట్టణ ప్రముఖులు కొల్లూరు హరి నాయుడు, భాస్కర్ ముదిరాజ్, లక్ష్మీపతి, వెంకటసుబ్బయ్య, శ్రీకాళహస్తి దేవస్థానం అధికారులు చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి,కామేశ్వరరావు మరియు దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

## మొసలి కన్నీరు కారుస్తున్న చంద్రబాబు నాయుడు.. ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు మే 12 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని పెద్దాపురం గ్రామంలో గడపగడపకు - మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగాశాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం ప్రతి గ డపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకా లను వివరిస్తూ - ప్రజల సమస్యలను అడిగి తెలు సుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి.. అని గత పాలకుల మా దిరిగా మాటల్లో చెప్పకుండా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేతల్లో చూపుతున్నారన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందజేస్తూ గాం ధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యపాలనను సాకారం చే స్తూన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ సంక్షేమ పాలన తో యావత్తు దేశం రాష్ట్రం వైపు చూస్తుందని తెలిపా రు ప్రజల్లో జగన్ కు వస్తున్న ఆదరణను చూసి చంద్ర బాబు నాయుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని, వై యస్ జగన్ పై తప్పుడు ప్రచారాలతో బురదచల్లేందు కు చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు కుట్రలు చేస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి కి అండగా ఉండి రానున్న ఎన్నికల్లో మద్దతు పలికి ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిప్పులపల్లి శాంతమ్మ, ఎంపీపీ కోటేరు లక్ష్మీ ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్ల పూడి కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, వా లంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు

## ప్రజా సమస్యలపై గళమెత్తిన బిజెపి



నందిగామ 12 ప్రజాపాలన ప్రతినిధి నందిగామ ని యోజక వర్గంలోని ప్రజల యొక్కఅనేక సమస్యలపై బిజెపి నందిగామ శాఖ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణను స్థానిక గాంధీ సెంటర్లో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఉన్న అనేక సమ స్యలపై ప్రజల నుండి అర్జీలను వివరణను తీసుకు న్నారు ఈ కార్యక్రమానికి బిజెపి పట్టణ అధ్యక్షులుతొ ర్లికొండ సీతారామయ్య ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ ప్రాంతంలో ఇసుక మాఫియా, పేదవానికి అందని పరిస్థితి. ఇసుక సెంటర్లలో ఎక్కడపడితే అక్కడ బా వులు త్రవ్వడం వలన ఎంతోమంది పిల్లలను బలి తీ సుకున్న ఇసుక గుంటలతో మైనింగ్ మాఫియా బ జా రులో ఎక్కడ గుంతల్లో ఒక ట్రక్కుమట్టి పోయనిప రిస్థితి. కరువు పని మాఫియా. గవర్నమెంట్ హాస్పట ల్ ట్రమకేర్ పెడతామని మాట ఇచ్చి తప్పారు. దీ నివలన విజయవాడ వెళ్లే లోపులో ఎంతోమంది ప్రా ణాలు కోల్పోతున్నారు. టిడ్కో ఇళ్ళు ప్రజలకు ఇవ్వ కుండా ప్రజలను ఇబ్బంది పెట్టిన పరిస్థితి జగనన్న కాలనీల పేరుతో పనికిరాని స్థలాలు వాగుల్లో ఊరికి దూర ప్రాంతాల్లో ఇచ్చిన పరిస్థితిగండేపల్లి సేంతిని ఫ్యాక్టరీ ద్వారా వచ్చే వ్యర్థాల వల్ల ఆ ప్రాంతవాసులు అనేక రకాలైన ఇబ్బందులు పడుతున్నారు. తాత్కా లిక కేంద్రీయ విశ్వవిద్యాలయం పేరుతో డబ్బు దుర్వి నియోగం చేసి అసలు కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రారంభమే లేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలన్నిం టికీ వైసిపిసొంత స్టిక్కర్లు వేసుకొని ప్రజల్లోకి వెళుతు న్నారని రాబోయే రోజుల్లో వీటన్నింటినీ నిజా నిజాలు ప్రజల ముందు ఉంచుతామన్నారు వీరి దృష్టికి వచ్చి న సమస్యలను స్థానిక. ఆర్డిఓ కి, ఏసిపికి చార్జిషీట్ రూపంలో ఇచ్చారుఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య. పట్టణ అధ్యక్షు డు పులిపాటి లక్ష్మణరావుమండల అధ్యక్షులు గంటా వెంకట్రావు. గుత్తా బాలకృష్ణ. జిల్లా ఉపాధ్యక్షులు బం డారు కేదార్నాథ్ శర్మచిరుమామిళ్ల శ్రీనివాసరావు, కా మేశ్వరరావు, శరత్, చింతోటి రవి తదితరులు పాల్గొ న్నారు.

## ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులను నియంత్రించాలి, పుస్తకాలు యూనిఫామ్ రేట్లను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలి: టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 12 ( ప్రజాపాలన ప్రతినిధి. )పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ సూపరింటెండెంట్ కు వినతిపత్రం అందజేసిన లిపల్నాడు జిల్లా % అధ్యక్షులు. కూరపాటి హనుమంతరావు . శుక్రవారం విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 12 నుండి పాఠశాలలు పునః ప్రారంభంకానున్న నేపథ్యంలో, కార్పొరేట్ మరియు ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు మీ దృష్టికి తీసుకువస్తున్నాము. దయచేసి పరిష్కారం చూపగలరని కోరుతున్నామని అన్నారు. కార్పోరేట్ మరియు ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజు స్ట్రక్చర్ ను నోటీసు బోర్డులో అతికించి అందరికి తెలియజేసే విధంగా ఉండవలెనని నిబంధనలు చెబుతున్నప్పటికీ నిబంధనలను పాటించడం లేదు. కార్పొరేట్ మరియు ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల నుండి నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల ఆవరణలోనే అధిక ధరలకు పుస్తకములు మరియు యూనిఫామ్స్ అమ్ముతున్నారు. దయచేసి చర్యలు తీసుకోగలరని కోరారు. జిల్లా పరిధిలో గుర్తింపులేని ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ గుర్తింపు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలను నడుపుతూ క్రొత్త అడ్మిషన్లను తీసుకొని విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని , కాన్సెప్ట్ స్కూల్ , టెక్నో స్కూల్, ఇంటర్నేషనల్ అనే బ్రాండ్ ల పేరిట వసూలు చేస్తున్న అధిక ఫీజుల దోపిడీ పై చర్యలు తీసుకోవాలి టిఎన్ఎస్ఎఫ్ డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం అధ్యక్షులు యేనుగంటి భార్గవ్ సాయి, , జిల్లా కార్యనిర్వా కార్యదర్శి అల్లూరి సుధాకర్ బాబు తెలుగు యువత గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,%ఙచీూఖీ% నాయకులు వెంకటేష్ యాదవ్, శివ, సూర్య, అనిల్, యాసరాల శీను పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా పల్నాడు జిల్లా అక్రిడేషన్ కమిటీ నియామకం

### సీనియర్ జర్నలిస్టులకు,చిన్న పత్రికలకు స్థానం లేకుండా కమిటీ నియామకం

పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 12 ( ప్రజా పాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా అక్రిడేషన్ కమిటీ నియామకంలో నిబంధనలకు విరుద్ధంగా సభ్యులను ఎంపిక చేశారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం చిన్న పత్రికలకు స్థానం కల్పించాల్సి ఉండగా అటువంటి చర్యలు ఏమి తీసుకోకుండా కమిటీ నియామకాన్ని ఏర్పాటు చేశారు పట్టణంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు ఉండగా వారిని పక్కన పెట్టి కొన్ని వర్గాల వారికే ప్రాధాన్యత కల్పిస్తూ జూనియర్ జర్నలిస్టులను కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల జిల్లావ్యాప్తంగా పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి, ఇది ఇలా ఉ ండగా గత కొన్ని రోజులుగా పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఎటువంటి సమాచారం లేకుండానే ... కొద్దిమంది విలేకరులతో విలేకరుల సమావేశం నిర్వహించటం, పలు సమాచారాలను అన్ని పత్రికలకు అందకుండానే నిర్వహించడం చేస్తున్నారు, అధికారిక సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో ఉండే వాట్సాప్ సమాచార గ్రూపులో సైతం కొద్దిమందికే స్థానం కల్పించడం, చిన్న పత్రికల వారి కి ప్రాధాన్యత లేకపోవడం వలన కలెక్టరేట్ లో జరుగుతున్న పలు ప్రజా సమస్యల పరిష్కార వివరాలను ప్రజలకు అందించలేకపోతున్నారు, నిత్యం సమాచారాన్ని సేకరించి ప్రజలకు అందించే సీనియర్ జర్నలిస్టులు, చిన్న పత్రిక విలేకరులు మాత్రం ఏదో ఒక విధంగా కలెక్టర్ కార్యాలయం వెంబడి తిరిగి సమాచారాన్ని సేకరించి తమ తమ పత్రికల్లో ప్రచురించి ప్రజలకు వార్తలను అందిస్తున్నారు, ఇక యూట్యూబ్ ఛానల్ వాళ్ళకి అసలు గుర్తింపు అనేదే లేదు, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వాస్తవాలను ను గ్రహించి నిబంధనలకు అనుగుణంగా జిల్లా అక్రిడేషన్ కమిటీని నియమించాలని జిల్లాలోని జర్నలిస్టులు కోరుతున్నారు.

## సిహెచ్ సిలో లక్షల విలువైన జనరేటర్ ! ఉపయోగించరూ ?

గోకవరం ప్రజా పాలన మే 12 : మైదాన ప్రాంత ప్రజలతో పాటు ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు వైద్య సేవలు అందిస్తున్న సి సి హెచ్ సి ఆరోగ్య కేంద్రానికి లక్షల విలువైన జనరేటర్ వచ్చినప్పటికీ దానిని అలంకారప్రాయంగా మార్చేయడం తో చిన్న పిల్లలు ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే... నవజాత శిశువులకు తల్లిదండ్రులు, బంధువులు విసనకర్రలతో గంటల తరబడి విసిరాల్సిన పరిస్థితి కనిపించింది. గర్భిణీ మహిళల పరిస్థితులు మరింత దారుణంగా ఉందని బంధువులు చెబుతున్నారు. గాలి లేక చెమటలు, ఉక్కపోతతో మగ్గిపోయారన్నారు. ఆసుపత్రి నిర్వహణ మరింత అధ్వానంగా ఉందని ఇటు మైదాన ప్రాంతాల ప్రజలు తో పాటు అటు ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన గిరిజనులు బహిర్గతంగానే ఆరోపిస్తున్న ఈ ఆసుపత్రి ఎక్కడో మారుమూల గ్రామంలో ఉందనుకుంటే పొరపాటే... ఏజెన్సీకి ముఖద్వారం. మండల కేంద్రమైన గోకవరంలోని ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి. ఇక్కడ ఆసుపత్రి లో సమస్యలు తిష్ఠవేశాయిని, సిబ్బంది వైద్య సేవలు పూర్తిగా అందడం లేదనే ఆరోపణలతో పాటు రాత్రి 9 దాటితే వైద్యం కష్టమే. వైద్యం అందని పరిస్థితిని నెల కొందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. కరెంటు లేక జనరేటర్ ఉపయోగించకపోవడంతో ఇంకా ఏం చెయ్యాలో తెలియక సెల్ ఫోన్ టార్చ్ వెలుగులో నవజాత శిశువులకు తల్లిదండ్రులు, బంధువులు విసనకర్రలతో గంటల తరబడి విసిరాల్సిన పరిస్థితి. చిన్న పిల్లలు ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గర్భిణీ మహిళల పరిస్థితులు మరింత దారుణం, గాలి లేక చెమటలు, ఉక్కపోతతో ఆసుపత్రి లో ఉన్న ప్రతి ఒక్కరూ నరకం చూసన్తా మగ్గిపోయారన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు స్పందించి ఆసుపత్రుల్లో పిల్లలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇచ్చిన లక్షల విలువైన జనరేటర్ ని వినియోగంలోకి తీసుకువచ్చి కరెంటు లేక పిల్లల పడే నరకయాతన నుండి విముక్తి కల్పించాలని మైదాన ప్రాంత



ప్రజలతో పాటు ఏజెన్సీ ప్రాంతం గిరిపుత్రులు కోరుతున్నారు. దీంతో అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందిస్తారో లేదో వేచి చూడవలసిందే. ఆసుపత్రికి ప్రభుత్వం అందజేసిన లక్షల విలువైన జనరేటర్ ని ఆసుపత్రి ఆవరణలో అలంకారప్రాయంగా ఉంచడంపై పలు పార్టీల కు చెందిన నాయకులు, స్వచ్ఛంద సంస్థలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనరేటర్ ని వినియోగంలోకి తక్షణం తేవాలని లేకపోతే ప్రజలతో కలిసి ఉద్యమం చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.

## ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో అక్రమ అడ్మిషన్లు అరికట్టాలి: ఏఐఎస్ఎ

**ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలో ప్లెక్సీల ఏర్పాటు.. కుర్చీకే పరిమితమైన అధికారులు జిల్లా విద్యాశాఖ అధికారులు నిద్రమత్తు వీడాలి:ఐసా జిల్లా కార్యదర్శి నాగార్జున**



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి : నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలని ఐసా ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని స్థానిక ఐసా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఐసా జిల్లా కార్యదర్శి యస్.నాగార్జున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విద్యను అంగడి సరుకుల విక్రయించడానికి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యం సిద్ధమైయ్యాయని. ప్రభుత్వ నిబంధన ప్రకారం అడ్మిషన్లు నిర్వహించవలసి ఉంటే ముందుగా పాఠశాల ప్రారంభమైన తర్వాత అడ్మిషన్ చేసుకోవాలని నిబంధనలు ఉన్న జిల్లాలో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు మాత్రం నిబంధనలకు విరుద్ధంగా విద్యా ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా అడ్మిషన్లు చేసుకుంటున్నారు అడ్మిషన్ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు మాత్రం తమకు ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారాని ఇప్పటికే కొత్త కొత్త పేర్లతో రంగు రంగుల కరపత్రాలతో ముద్రించి విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షితులను చేసుకుని వేలాది రూపాయలు వసూలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు ఏమాత్రం స్పందించకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహారించడం చాలా దారుణం. ఇప్పటికైనా ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లకు వత్తాసు పలకకుండా వెంటనే అక్రమ అడ్మిషన్ ఆపివేయాలని అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలని లేని పక్షంలో ఐసా ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా ఉపాధ్యక్షులు రంగస్వామి ఐసా నాయకులు రాధాకృష్ణ రాజ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి తిరోగమన పాలనలో గిరిజన విద్యావ్యవస్థ కుదేలు: బాపట్ల పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీను




బాపట్ల జిల్లా ప్రజా పాలన మే12: బాపట్ల పట్టణం లోని స్థానిక జమ్ములపాలెం ఫ్లైఓవర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఎస్ టి సెల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి తిరోగమన పాలనలో గిరిజన గురుకులాల విద్యావ్యవస్థ కుదేలు అయ్యింది. దీనికి నిదర్శనం మొన్న వచ్చిన పదవ తరగతి ఫలితాలలో ఉత్తీర్ణత శాతం దారుణంగా పడిపోయింది. రాష్ట్రంలో 128 గిరిజన గురుకుల పాఠశాలలో రమారమి 40 పాటశాలల్లో ఉత్తీర్ణత శాతం 40 శాతం లోపు పాస్ కావటం ప్రభుత్వ నిర్లక్ష్యం ధోరణి దీనికి నైతిక భాధ్యత వహిస్తూ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి తక్షణమే తమ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 4 సంవత్సరాల జగన్ రెడ్డి పాలనలో గిరిజన గురుకులాల్లో సరైన మౌలిక సదుపాయాలు కల్పించక పోవటం, సబ్జెక్ట్ టీచర్స్ లేకపోవటం , ఇంతవరకు డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా టీచర్స్ భర్తీ చేయకపోవటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. టిడిపి ప్రభుత్వ హయాంలో గిరిజన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు 2016 లో 81 గిరిజన పాఠశాలలను గిరిజన గురుకులాలు గా ఏర్పాటు చేసి కార్పొరేట్ స్కూలుకు ధీటుగా విద్యా ప్రమాణాలు పెంచింది. టిడిపి హయాంలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ తీసుకొచ్చి గిరిజన పిల్లలకు నాణ్యమైన కార్పొరేట్ స్కూల్స్ లలో విద్యను అందించింది . ప్రస్తుత జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నీ రద్దు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నాడు 4 సంవత్సరాల తరువాత వైయస్సార్ కళ్యాణ మస్తు పథకం పేరుతో గిరిజన ఆడబిడ్డల వివాహానికి లక్ష రూపాయల వరకు సాయం చేసే అవకాశం కల్పిస్తూ అనేక కఠిన నిబంధనలు, కొర్రీలు పెట్టడం వలన మొన్న విడుదల చేసిన నిధులలో బాపట్ల జిల్లా లో కేవలం 6 గురు మాత్రమే లబ్ధి పొందటం జరిగింది. 2019 ఎన్నికల్లో భాగంగా వైసిపి మనిఫెస్టోలో కళ్యాణ పథకం కింద లక్ష రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చి అమాలుచేయకుండా గిరిజనులను తీవ్రమైన మోసం చేశాడు. టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రతి గిరిజన ఆడబిడ్డలకు ఎలాంటి నిబంధనలు , కొర్రీలు లేకుండా అమలు చేసింది . ఈ కార్యక్రమంలో చుక్కా పాలారాజ్, బాలిగ శ్రీనివాసరావు , ఇండ్ల శ్రీనివాసరావు, నంబూరి ఏడుకొండలు , మహిమరాజు , పొన్నరుసు వెంకటేశ్వర్లు,పోలయ్య , అంకమ్మరావు మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 1 రద్దు ప్రభుత్వానికి చెంపపెట్టు

**అక్రమాలు బయటపడతాయని చీకటి జీవో**

**అంబేద్కర్ రాజ్యాంగం ప్రజాస్వామ్యాన్ని గెలిపించింది**

**హైకోర్టు తీర్పు రాష్టానికి శుభ పరిణామం**

**తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి**



పర్చూరు, మే 12, ప్రజాపాలన : వైసిపి ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను హరించేలా, తీసుకువచ్చిన జీవో నెంబర్ ఒకటి రద్దు చేస్తూ, హైకో ర్టు తీర్పును ఇవ్వడం ప్రభుత్వానికి చెంప పెట్టు అని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశి వరావు అన్నారు. శుక్రవారం జీవో నెంబర్ 1ని రద్దు చేస్తూ, హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. హైకోర్టు తీర్పు శుభపరిణామం అన్నారు. ప్రాథమిక హక్కులను కాలరాస్తూ పాదయాత్ర, ర్యాలీ, సభలకు ఆటంకం కలిగించడం కోసం, అక్ర మాలను కప్పిపుచ్చు కునేందుకు, ప్రతిపక్షాలపై ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వం చీకటి జీవో ను తీసుకొచ్చింద న్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ప్రజాస్వామ్యాన్ని కాపాడిందన్నారు. ప్రభుత్వం, పోలీసులు ఇప్పటికైనా కళ్లు తెరవాలన్నారు. ప్రశాంతంగా నిరసన తెలిపే హక్కు ప్రజలకు, ప్రతి పక్షాలకు ఉందని, చిన్న ఉద్యమం చేసినా, ఈ ప్రభుత్వం సహించడం లేదన్నారు. జగన్ దోపిడీలు, నవమోసాలు, నేరాల్ని కప్పిపుచ్చుకునేందు కు, చీకటి జీవోను తీసుకొచ్చారన్నారు. రోడ్డుషోలు, సభల ద్వారా పెంచిన పన్నులు, చార్జీలు, దోపిడీలు, నవ రత్నాల పేరిట జరుగుతున్న మోసాలు బయటపడతాయనే భయంతో, జిఓఆర్టీ 01ను, జగన్ ప్రభుత్వం ప్రజలపై రుద్దిందన్నారు. వైసిపి పాలనలో ప్రజల ధన, మాన, ప్రా ణాలకు, రక్షణ లేకుండా పోయిందన్నారు. లాండ్, శ్యాండ్, వైన్, మైన్, డ్రగ్స్, రెడ్ శాండల్‌లో లక్షల కోట్లు కొల్లగొడుతున్నారని ఆరోపించారు. నిరంకుశ జగన్ మోహన్ రెడ్డి బలవంతపు సభలు వెలవెలబోతున్నాయన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ రోడ్ షోలకు, బందోబస్తు కల్పించాల్సిన బాధ్యత, చట్టప్రకారం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై ఉందన్నారు. జగన్ మోహన్ రెడ్డి, వారి తల్లి, చెల్లి, తండ్రి పాదయాత్రలకు, చంద్రబాబు ప్రభుత్వం భద్రత కల్పించిందని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రల్లో 8మంది చనిపోయినా, పాదయాత్రలను చంద్ర బాబు ప్రభుత్వం నిలుపుదల చేయలేదని, అక్రమ జిఓలు జారీచేయలేదని గుర్తు చేశారు. జి.ఓ.నెం.1 జారీ చేశారంటే, జగన్ రెడ్డికి ప్రజాస్వామ్యంపైన, ప్రజలపైన నమ్మకం లేదని రుజువైందన్నారు. స్టేట్ టెర్రరిజం అమలుచేస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరమే, పత్రికలు, ఛానళ్లు, సోషల్ మీడియా పై విషం చిమ్ముతూ, జి.ఓ.2430 ను తెచ్చి, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వద్ద మొట్టికాయలు తిన్నారన్నారు. నిన్న విజయనగరంలో వైకాపా నేతలు పెద్ద ప్రదర్శనలు చేశారని, ప్రభుత్వానికి ఒకవిధంగా, ప్రతి పక్షాలకు ఒకవిధంగా వ్యవహరిం చడం వివక్ష కాదా?... హిట్లర్, ముస్సోలినీ, బ్రిటిష్ వారి నిరంకుశ పాలనను తలపించేలా, జగన్ పాలన కొనసాగిస్తున్నారన్నారు. కోర్టు తీర్పుతోనైనా, ప్రభుత్వం బాధ్యతగా మెలగాలని హితవు పలికారు.

## ఎమ్మెల్యే వైసీపీ ఇంచార్జ్ ల సహకారంతో సమస్య పరిష్కరిస్తాం: వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి




చీరాల, మే 12, ప్రజాపాలన : చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ కరణం వెంకటేష్ ల సహకారంతో, రైతుల సమస్యను వారి దృష్టికి తీసుకు వెళ్లి, సత్వరమే పరిష్కరించేలా కృషి చేస్తానని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. చీరాల వ్యవసాయ కార్యాలయం నందు, మండలస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. మండల సభ్యులు గండూరి వెంకట్రావు, గవిని యానాదిరావు మాట్లాడుతూ, వేసవి కాలంలో మూగజీవులైన గేదెలు, ఆవులు, గొర్రెలు నీరు తాగుటకు ఇబ్బందిగా ఉన్నందు న, చెరువులలో పూడిక తీత తీయించాలని కోరారు. వ్యవ సాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి మాట్లాడుతూ, ఈ సమస్యను ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, వైఎస్ఆర్సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబుల దృష్టికి తీసుకెళ్లి, ఉపాధి హామీ కూలీల చేత, చెరువులను తవ్వించే విధంగా ఏర్పాటు, పంట కాలవలు, మురుగు కాలువల తవ్వకాలు కూడా చేయిస్తామని తెలియజేశారు. సమావే శంలో చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, ఏవో సుమతి, నీటిపారుదల ఏఈ సంధ్యారాణి, దానియేలు, నల్ల బోతుల రేఖ, మండలి సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మలా ఆదరించేది నర్సులే.. రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్య క్షులు డాక్టర్ ఐ.బాబూరావు



చీరాల, మే 12, ప్రజాపాలన : అమ్మలా ఆదరించేది, ఆప్యాయంగా ఎంతో ఓర్పుగా వైద్య సేవలు అందించేది నర్సులేనని, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు డాక్టర్ ఐ.బాబూరావు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా, వైకుంఠపురం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని నర్సులు సత్యవేదం, విజయ, ధన, పద్మావతి, రమాదేవి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యశాలల్లో నర్సుల పాత్ర, వారు అందించే సేవలను వక్తలు ప్రస్తావించి, నర్సుల సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో డా.ఐ.బాబూరావు, డా.శంకర రెడ్డి, డా.జ్యోతిరావు, క్లబ్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ పోలుదాసు రామకృష్ణ, హాస్పిటల్ స్టాఫ్, రోటరీ ప్రతినిధులు, నర్సులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల వేసవి సెలవులు హరించి వేయడం ఆపండి.. ఫ్యాప్టో.




పాఠశాలలకు వేసవి సెలవులు ఇచ్చింది మొదలు నాడు నేడు, ఉయ్ లవ్ రీడింగ్, ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు పేరుతో ఉపాధ్యాయులను ఒత్తిడి చేసి పాఠశాలలకు రప్పించడానికి తక్షణమే ఆపాలని గుంటూరు జిల్లా ఫ్యాప్టో డిఈవో కి ప్రాతినిధ్యం చేసింది. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ కళాదర్, సెక్రటరీ జనరల్స్ మోహన్ రావు, ఖలీద్, వేలంగిని రాజు ఫ్యాప్టో జిల్లా నాయకులు బసవలింగారావు, నరసింహారావు, వెంకటేశ్వర్లు, మేకల సుబ్బారావు మరియు సభ్యులు పాల్గొన్నారు

## యడియూరప్ప నివాసంలో బీజేపీ నేతల కీలక మంతనాలు



బెంగళూరు: మరి కొద్ది గంటల్లో అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ జరుగనుండగా, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత బీఎస్ యడియూరప్ప నివాసంలో బీజేపీ కీలక నేతలు సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై, మంత్రులు మురుగేష్ నిరాని, బి.బసవరాజ్, పార్టీ ఎంపీ లెహర్ సింగ్ సిరోర, ఏటీ రామస్వామి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈనెల 10న 224 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో 73.19 శాతం పోలింగ్ నమోదైంది. కాంగ్రెస్, బీజేపీ మధ్య నువ్వా-నేనా అనేలా ఫలితాలు ఉంటాయని అత్యధిక ఎగ్జిట్ పోల్స్ జోస్యం చెప్పాయి. బీజేపీ కంటే కాంగ్రెస్ ఒకింత ముందంజలో ఉంటుందని తెలిపాయి. హంగ్ అసెంబ్లీకి అవకాశాలు ఉన్నాయని తేల్చిచెప్పాయి.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శనివారం 13, మే 2023

## ఎయిర్‌పోర్టు, డేటా సెంటర్లతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారేనా !

ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఉత్తరాంధ్రలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంతోపాటు ఆదానీ డేటా సెంటర్, చింతపల్లి ఫిష్‌ల్యాండింగ్, తారకరామ తీర్థసాగరం ప్రాజెక్టు, మూలపేట (భావనపాడు) పోర్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీటి రాకతో ఉత్తరాంధ్ర రూపురేఖలే మారిపోతాయని ప్రకటించారు. అంతేగాక ఇటీవల విశాఖలో అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సు నిర్వహించామని, దీని వల్ల ఉత్తరాంధ్రకు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడి రానున్నదని, దీనికి తోడు విశాఖ పరిపాలనా రాజధాని కానుండడంతో అభివృద్ధిలో ఉత్తరాంధ్ర రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందని అన్నారు. అందుకోసమే వచ్చే సెప్టెంబర్ నుండే విశాఖ నుండే పరిపాలన సాగిస్తానని ముఖ్యమంత్రి చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ఈ మాటలు ఉత్తరాంధ్రకు కొత్తేమీ కావు..అనేక దశాబ్ధాల నుండి పాలకులు అందమైన మాటలతో ఉత్తరాంధ్రకు ద్రోహం చేస్తూనే ఉన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు కూడా అనేక సార్లు గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్‌లు జరిపి ఉత్తరాంధ్రకు రంగుల స్వప్నం చూపించారు. ఎడ్యుకేషన్ హబ్, ఐటి హబ్, ఫిన్‌టెక్ సిటీ, హెల్త్ సిటీ ...ఇలా... అనేక మాటలతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి మొండి చెయ్యి చూపారు. ఇప్పుడు జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా ఇదే బాటలో కొనసాగుతున్నది. అయితే ఈ రెండు ప్రభుత్వాల ఉమ్మడి లక్ష్యం ఏమిటంటే అభివృద్ధి పేర ఉత్తరాంధ్రలోని భూములు, ఖనిజ సంపద, సహజ వనరులు, సముద్రతీరాన్ని బడా సంస్థలకు కట్టబెట్టటమేనని గత అనుభవం తెలియజేస్తున్నది. ఉదాహరణకు బడా కార్పోరేట్ సంస్థలైన అదానీ, జిఎంఆర్‌ల విషయంలో టిడిపి, వైసిపిలది ఒకే వైఖరి. అధికారంలో ఉన్నప్పుడు, లేనప్పుడు ఒకరికొకరు విమర్శించుకుంటారే తప్ప అధికారంలోకి రావడంతోటే ఈ సంస్థలకు భారీగా సంపదను దోచిపెడుతున్నారు. దీనికి అభివృద్ధి ముసుగు తొడుగుతున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ కథనే చూద్దాం. ఈ విమానాశ్రయం ఏర్పాటు పెద్ద అవినీతి పుట్ట. గతంలో చంద్రబాబు నాయుడు దీనిని తెరమీదికి తెచ్చారు. వాస్తవంగా 2017 మొదటి టెండర్లలోనే భారత ఎయిర్‌పోర్టు అథారిటీ (ఏఏఐ) విమానాశ్రయ నిర్మాణం, నిర్వహణను చేజిక్కించుకుంది. ఎయిర్‌పోర్టుకు వచ్చే ఆదాయంలో 30.2 శాతం, ఎయిర్‌పోర్టులో 26 శాతం ఈక్విటీ హక్కులను రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తామని ఏఏఐ టెండర్‌లో తెలిపింది. అంతేగాక ఎకరానికి లీజు క్రింద ఏడాదికి రూ. 20వేలు చొప్పున రూ. 5.40 కోట్లు కూడా చెల్లిస్తామని తెలియజేసింది. ఒప్పందం ప్రకారం ఏఏఐకి భోగాపురం ఎయిర్‌పోర్టును ఇచ్చినట్లయితే మూడేళ్ల క్రితమే అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు ప్రారంభమై ఉండేది. వేలాది మందికి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చేవి. ఆ ప్రాంతంలో బ్రహ్మాండమైన మౌలిక సదుపాయాలు ఏర్పడటంతో పాటు సర్వీస్‌రంగం అభివృద్ధి అయ్యేది. విమానాశ్రయం ద్వారా వచ్చే ఆదాయం ప్రజలకు పున:పంపిణీ అయ్యేది. ఆ ప్రాంతం కొంతమేరకైనా.. అభివృద్ధి అయి ఉండేది. కానీ ఏఏఐకి దక్కిన విమానాశ్రయ టెండర్‌ను చంద్రబాబు కుట్రతో రద్దు చేశారు. జిఎంఆర్‌కి దొడ్డిదారిన కట్టబెట్టి 2019 అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే ముందు హడావుడిగా శంకుస్థాపన చేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబు ఒప్పందాన్ని రద్దు చేయడానికి ప్రయత్నం చేసి చివరికి జిఎంఆర్‌తో రహస్య సంధి చేసుకొని నాలుగేళ్ల తరువాత గత వారం రెండోసారి శంకుస్థాపన చేశారు. భోగాపురం విమానాశ్రయాన్ని అడ్డం పెట్టుకొని తెలుగుదేశం, వైఎస్‌ఆర్ సిపి గడిచిన ఎనిమిదేళ్లలో చేసిన రియల్ ఎస్టేట్ దందా అంతాయింతా కాదు. తెలుగుదేశం వారు అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ అగ్రనాయకులు వందల ఎకరాల భూమి ముందస్తుగా కొనుగోలు చేసి పెద్దఎత్తున రిసార్ట్స్, లే అవుట్‌లు వేసి వేలకోట్లు సంపాదించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత విమానాశ్రయానికి కేటాయించిన భూమిలో కొంత భాగాన్ని తగ్గించి దానిని వైసిపి అగ్ర నాయకులు రియల్ ఎస్టేట్ చేసి వేలకోట్లు సంపాదించారు. రైతులను భయపెట్టి పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేశారు. ఇంకా ఈ భూ దందా కొనసాగుతూనే ఉంది. చివరికి అంతర్జాతీయ విమానాశ్రయం వల్ల తీవ్రంగా నష్టపోయిందెవరంటే రైతులు, వ్యవసాయ కూలీలే. తారకరామ తీర్థ సాగరం ప్రాజెక్టు వ్యవహారం చూద్దాం. ఈ నీటి ప్రాజెక్టును డిసెంబర్ 2024 నాటికి పూర్తి చేస్తామని, దీని ద్వారా విజయనగరం జిల్లా పూసపాటి రేగ, భోగాపురం, డెంకాడ మండలాల్లో 49 గ్రామాల ప్రజలకు తాగునీరు, 24710 ఎకరాలకు సాగునీరు అందుతుందని ముఖ్యమంత్రి ఘనంగా చెప్పారు. దశాబ్ధాల నుండి ఈ నీటి ప్రాజెక్టును మూలనపడేశారు. ఇప్పుడు ఆఘమేఘాల మీద రూ. 94 కోట్లు కేటాయించి ప్రజల కోసమే తమ ప్రభుత్వం ఉందని గొప్పలు చెబుతున్నారు. అసలు ఉద్దేశ్యం ఏమిటీ? భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి మంచినీరు అవసరం. అంతేగాక విమానాశ్రయం అంతర్ భాగంగా 500 ఎకరాల్లో ప్రైవేట్ స్టార్ హెూటల్స్, షాపింగ్ మాల్స్, కమర్షియల్ కాంప్లెక్స్‌లు వంటివి అనేకమైనవి నిర్మాణం కాబోతున్నాయి. వీటికి తోడు వైసిపి, టిడిపి అగ్రనాయకుల ఆధ్వర్యంలో ఉన్న వేల ఎకరాల రియల్ ఎస్టేట్ కార్యకలాపాలకు, రిసార్ట్స్‌కు, భారీ వ్యాపార, వాణిజ్య , రిక్రియేషన్ కార్యకాలాపాలకు మంచినీరు అవసరం. అందుకోసమే ముఖ్యమంత్రికి ఈ ప్రాజెక్టు మీద ఇంత ప్రేమ కలిగింది. ఇక నీటి ప్రాజెక్టుల నిర్మాణంలో అనేక దశాబ్ధాల నుండి ఉత్తరాంధ్ర తీవ్ర వివక్షతకు గురౌతూనే వున్నది. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ఈ నాలుగేళ్లలో ఒక చిన్న నీటి ప్రాజెక్టును కూడా పూర్తిచేయలేదు. 2019-2022 మధ్య ఉత్తరాంధ్రలో పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన 9 నీటి ప్రాజెక్టులకు కేవలం రూ. 543 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. 2023-2024 బడ్జెట్‌లో రూ. 394 కోట్లు కేటాయించారు. ఇందులో నాలుగోవంతు కూడా ఖర్చు చేస్తారనే గ్యారంటీ లేదు. ఈ నిర్లక్ష్యం వల్లే వంశధార, తోటపల్లి బ్యారేజి, నాగవళి రివర్, జంఝూవతి, మహేంద్ర తనయ ఆఫ్‌షోర్ రిజర్వాయర్, మడ్డువలస రిజర్వాయర్ రెండోదశ, గజపతినగరం బ్రాంచి కెనాల్ వంటి అనేక నీటి ప్రాజెక్టులు దశాబ్ధాల తరబడి పూర్తిస్థాయిలో నిర్మాణాలు పూర్తికాకుండా ఉన్నాయి. జలయజ్ఞంలో భాగమైన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి భారీ నీటి ప్రాజెక్టు నేటికీ అతిగతీలేదు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉత్తరాంధ్రలో సుమారు 8 లక్షల ఎకరాలకు నీటి సదుపాయం కలిగేది. కానీ పాలకుల దృష్టిలో నీటి ప్రాజెక్టుల కన్నా ప్రైవేటు విమానాశ్రయాలే అభివృద్ధికి చోదక శక్తులుగా ఉన్నాయి. ఇక జగన్‌మోహన్ రెడ్డి, చంద్రబాబు నాయుడు పోటీపడి చెపుకుంటున్న ప్రాజెక్టు అదానీ డేటాసెంటర్. నిని ఆదానీ పుత్రరత్నాలతో కలిసి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. దీని కథ కూడా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం లాంటిదే. సుమారు రూ. 4500 కోట్లు విలువ గలిగిన భూమిని అదానీకి సమర్పించి ఎన్నో రాయితీలిచ్చారు. ఇంకా వందల ఎకరాల భూమి ధారదత్తం చేసే ప్రయత్నంలో ప్రభుత్వం ఉంది. అంతేగాక శ్రీకాకుళం జిల్లాలో నిర్మాణం చేయబోతున్న మూలపేట పోర్టును కూడా అదానీకే కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నట్లు కనపిస్తున్నది.

## అటవీ చట్ట సవరణ - గిరిజనులపై మరో దాడి



ప్రస్తుత చట్ట సవరణ బిల్లును ఆదివాసీల, సాంప్రదాయ అటవీ వాసుల హక్కులపై మరో దాడిగా చూడాలి. వాతావరణ మార్పుల సమస్య పరిష్కారానికి కర్బన ఉద్గారాలను తగ్గించుకునేందుకు మరిన్ని అడవులను పెంచాలనే లక్ష్యానికి ఇది పూర్తి భిన్నంగా ఉంది. కర్బన ఉద్గారాలను ఇటువంటి ఏకపక్ష, అవాస్తవిక లక్ష్యాలతో సాధించలేరు. పార్లమెంట్‌లో ప్రతిపక్షాల జోక్యాన్ని అధికార పార్టీ అడ్డుకోవడమే కాదు, తాను కోరుకున్న బిల్లులను ఎలాంటి చర్చ లేకుండా ఆమోదింపజేసుకుంది. అటవీ సంరక్షణ చట్టం (ఎఫ్‌సిఎ)-1980 సవరణ బిల్లు విషయంలోనూ ఇదే విధంగా వ్యవహరించింది. పార్లమెంటరీ సాంప్రదాయాలను, నిబంధనలను బిజెపి ప్రభుత్వం ఎలా బుల్డోజ్ చేస్తున్నదీ తెలుసుకోవడానికి ఇదొక ఉదాహరణ.

ఈ బిల్లు ఆందోళన కలిగిస్తున్నది. తమ ప్రాంతంలో చేపట్టే ఏ ప్రాజెక్టుకైనా ఆయా గ్రామ సభల ఆమోదం లేకుండా చేపట్టరాదన్నది రాజ్యాంగం ప్రసాదించిన చట్టబద్ధ హక్కు. ఆ హక్కును కాలరాసేందుకు ఎం.ఒ.ఇ.ఎఫ్.సి.సి ద్వారా ఎఫ్‌సిఎ రూల్స్-2003 సవరణలను మోడీ ప్రభుత్వం ముందుకు తెచ్చింది. ఎంఒఇఎఫ్‌సిసిలో అత్యంత అభ్యంతరకరమైన నిబంధనలు అనేకం ఉన్నాయి. అటవీ భూములను ఇతర అవసరాల కోసం యథేచ్ఛగా మళ్లించేందుకు అడ్డుగా ఉన్న నిబంధనలకు తూట్లు పొడిచింది. సంరక్షణ ముసుగులో అడవులను ప్రైవేట్‌పరం చేయడం, వాటి నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కుదించి, కేంద్రానికి మరిన్ని అధికారాలను దఖలు పరిచేలా చట్టానికి సవరణలు ప్రతిపాదించారు. అడవులను వాణిజ్యపరమైన అవసరాలకు ఉపయోగించేందుకు, ప్రైవేటు తోటల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ఈ అటవీకరణ పథకాన్ని ముందుకు తెచ్చారు. ఈ చట్ట సవరణలను సిపిఐ(ఎం) వ్యతిరేకిస్తున్నది. ఈ మేరకు కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌కు ఒక మెమోరాండాన్ని సమర్పించింది. రాజ్యసభ సభ్యుడు ఎలమరం కరీం ఈ ప్రతిపాదిత సవరణలను రద్దుచేయాలని కోరుతూ సభలో చట్టబద్ధ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తీర్మానాన్ని అనుమతించినప్పటికీ చర్చకు అవకాశమివ్వలేదు. ప్రస్తుత చట్ట సవరణ బిల్లును ఆదివాసీల, సాంప్రదాయ అటవీ వాసుల హక్కులపై మరో దాడిగా చూడాలి. వాతావరణ మార్పుల సమస్య పరిష్కారానికి కర్బన ఉద్గారాలను తగ్గించుకునేందుకు మరిన్ని అడవులను పెంచాలనే లక్ష్యానికి ఇది పూర్తి భిన్నంగా ఉంది. కర్బన ఉద్గారాలను ఇటువంటి ఏకపక్ష, అవాస్తవిక లక్ష్యాలతో సాధించలేరు.

**ఎవరి 'ఆర్థిక అవసరాల' కోసం..?**

ఈ బిల్లు ముందుమాటలో 'ఆర్థిక అవసరాలు' ప్రస్తావన ఉంది. 'అడవుల పరిరక్షణా నిర్వహణ, అడవుల పునరుద్ధరణ, పర్యావరణ రక్షణను కొనసాగించటం, అడవుల సాంస్కృతిక, సాంప్రదాయ విలువలను నిలబెట్టేందుకు అవసరమైన చట్టబద్ధ నిబంధనలను సమకూర్చుకోవాలి.'' ఇదే బిల్లు సారాంశం. ఇంతకీ ఎవరి ఆర్థిక అవసరాలు నెరవేర్చాలి? ఈ పేరుతో ప్రతిపాదిత సవరణల ద్వారా ప్రభుత్వం ప్రాజెక్టుల జాబితాను విస్తరిస్తున్నది. అటవీ రక్షణ చట్టం నియంత్రణ చట్టానికి అనుగుణంగా మినహాయించిన భూముల జాబితాను కూడా పెంచుతున్నది. 2008-2009 మధ్య కాలంలో, 2.53 లక్షల హెక్టార్ల అటవీ భూమిని ప్రాజెక్టుల కోసం మళ్లించడం జరిగిందని రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. ఆ మళ్లింపును చట్టబద్ధం చేయటమే ఈ బిల్లు ఉద్దేశ్యం.

**ఎఫ్‌ఆర్‌ఎ, పెసా (పిఇఎస్‌ఎ) ప్రస్తావనే లేదు.**

గిరిజన ప్రజానీకం, సాంప్రదాయ అటవీ వాసుల రక్షణకు ఉద్దేశించిన ఇతర చట్టాలు, రాజ్యాంగబద్ధ గ్యారంటీలు వున్నాయి. అయితే ఇవేవీ ఆ బిల్లులో ప్రస్తావనకు రాలేదు. బిల్లు ముందుమాట ఇలా ప్రస్తావిస్తున్నది: 'అడవిపై ఆధారపడిన ప్రజానీకం పురోభివృద్ధితోపాటు, అటవీ ఆధారిత ఆర్థిక, సామాజిక, పర్యావరణ ప్రయోజనాలను మెరుగుపరచాలి.'' సవరణల బిల్లు మూలంలో దీని ఊసే లేదు. ''సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు, జీవన పరిస్థితుల అభివృద్ధి''కి ఆ చట్టాలు హామీనిస్తున్నాయి. ఈ బిల్లు ఆ చట్టాల ఉల్లంఘనకు దారి తీస్తుంది.

**మినహాయింపుల ద్వారా సరళీకరణ**

మినహాయింపు అంటే... ప్రాజెక్టులకు ఆటోమాటిక్‌గా అనుమతులు మంజూరు చేయటం. అందుకు 'పర్యావరణ ప్రభావాలపై అంచనాలు, అటవీ హక్కుల చట్టం', ఎఫ్‌ఆర్‌ఎ, పెసా, డబ్ల్యు.ఎల్.పి.ఎ (2006 సంరణలతో)లతో నిమిత్తం లేకుండా సదరు అనుమతులను ఇవ్వాలి. కానీ, ఆయా ప్రాంతాల్లో ఏ ప్రాజెక్టుకైనా గ్రామ సభల అనుమతి తప్పనిసరిగా అవసరమని పై చట్టాలు నిర్దేశిస్తున్నాయి.

ఏ భూములకు, ఏ తరహా ప్రాజెక్టులకు మినహాయింపు ఇవ్వాలన్న వివరాలను క్లాజు 1ఎ (1), (2) లలో వివరంగా పొందుపరిచారు. (1)లో, 1996కి ముందు ప్రారంభించిన ప్రాజెక్టులకు, అన్ని అటవీ భూముల మళ్లింపులకు చట్టం నుండి మినహాయింపులిచ్చారు. చాలా ఏళ్ల క్రితం ప్రారంభమైన ప్రాజెక్టులన్నింటికీ ఈ మినహాయింపు వర్తిస్తుందన్న తార్కిక వాదనలకు ఇది దారితీయవచ్చు. వాస్తవానికి, అటవీ హక్కుల చట్టం ఆమోదం పొందాక అలాంటి భూమి అంతా అటవీ హక్కుల చట్టం (ఎఫ్‌ఆర్‌ఎ) పరిధిలోకి వచ్చింది. ఆదివాసీలు, ఇతర సాంప్రదాయ అటవీ వాసులందరి హక్కులు పరిరక్షిస్తున్నాయి. 1996కి ముందరి ప్రాజెక్టులకు ఉన్నాయని చెప్పబడుతున్న హక్కులను ఎఫ్‌ఆర్‌ఎ ఇప్పటికీ గుర్తించటం లేదు. అందుకు అనేక ఉదాహరణలను పేర్కొనవచ్చు. ఎఫ్‌ఆర్‌ఎ, ఎఫ్‌సిఎల పరిధి నుండి అలాంటి ప్రాజెక్టులను తొలగించేందుకు ప్రస్తుత సవరణ బిల్లు 'అడవి'ని పునర్నిర్వచించేందుకు పూనుకుంది. అలాంటి ప్రాజెక్టులకు మినహాయింపు ఇవ్వటమంటే, భూ హక్కును కోల్పోతున్న బాధితుల ప్రస్తావన లేకుండానే, 'భూమి వినియోగం' ఆటోమాటిక్‌గా మారిపోతుందని అర్థం.

సెక్షన్ (2)లో.. పలు విభాగాల అటవీ భూమి మినహాయించబడింది. దానితో అటవీ భూమిలో పెద్ద భాగం ప్రభావితమౌతుంది. తద్వారా ఆదివాసులు, ఇతర అటవీ వాసుల హక్కులను పెకలించి వేయాలని ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఉదాహరణకు, సరిహద్దుల నుండి 100 కిలోమీటర్ల వరకూ అటవీ భూమి ఎఫ్‌సిఎ ఆంక్షల నుండి మినహాయించారు. 13 లక్షల చదరపు కి.మీ (సుమారు 40 శాతం) భూ విస్తీర్ణంలో గణనీయమైన భాగం అటవీ భూమి నుంచి మినహాయింపు ఉందని పలువురు పరిసరాల పరిశీలనా శాస్త్రజ్ఞులు (ఎకాలజిస్టు), నిపుణుల అంచనా. ఈ మినహాయింపులన్నీ వ్యూహాత్మకమైన 'జాతీయ ప్రాధాన్యతగల ప్రాజెక్టులు' లేదా 'రక్షణ సంబంధిత ప్రాజెక్టులు'' లేదా ''ప్రజా వినిమయ ప్రాజెక్టులు'' కోసమే. ఈ నిబంధన చట్టం నిషేధించని ఏ పనినైనా చేసేందుకు ట్రస్టీలకు అధికారం ఇస్తుంది. దాన్ని అడ్డం పెట్టుకుని మినహాయింపులకు అర్హమైన దేన్నైనా, ప్రతి దాన్నీ ప్రైవేట్ ప్రాజెక్టులు తమ వశం చేసుకుంటాయి. అంతేగాక, 'జాతీయ ప్రాధాన్యత' లేదా 'ప్రజా ప్రయోజనం' వంటి పదాలు ప్రభుత్వ యాజమాన్యానికి మాత్రమే సూచికలు కావు. అందుకు భిన్నంగా, అవి కార్పొరేట్ల యాజమాన్యంలోని ప్రైవేటు సంస్థలకు కూడా వర్తిస్తాయి. రక్షణ రంగంతో సహా వ్యూహాత్మక రంగాలను వీటి పరం చేయాలన్నది ప్రభుత్వ విధానం. దాని ఉప సిద్ధాంతంగానే, ఎఫ్‌సిఎ ఆంక్షల పరిధిలో మినహాయింపులను ప్రతిపాదించారు. ప్రైవేటు పెట్టుబడికి ప్రోత్సాహకాల రూపంలోనే ఈ మినహాయింపులున్నాయి. ఈ మినహాయింపులు, అటవీ హక్కుల చట్టం తదితర చట్టాలన్నింటినీ ఉల్లఘిస్తున్నాయి. అవి అటవీ వాసులు ప్రధానంగా ఆదివాసీల హక్కులు, జీవనాలపై నేరుగా ప్రభావం చూపుతాయి. ఈ మినహాయింపులు 'అడవిలో చెట్లు తొలగించినచోట తిరిగి చెట్లు నాటే (రిఫారెస్టేషన్) ప్రాంతాన్ని (ప్రభుత్వ భూమి లేదా ప్రభుత్వ రికార్డుల్లోని భూమి) నిర్దిష్టంగా పేర్కొనలేదు. ఆ నిబంధన ప్రైవేటు అడవులకు ఉన్నత స్థానం కల్పించేందుకే ఉద్దేశించబడిందనేది స్పష్టం. నమోదయ్యాయి. వాటిలో అనేక జిల్లాలు సంపద్వంతమైన ఖనిజాలు, నీటి వనరులకు కూడా నెలవుగా ఉన్నాయి.

## భరతమాత సిగ్గు పడుతోంది

ఆత్మగౌరవాన్ని ఆత్మాభిమానాన్ని
నిస్సిగ్గుతో పక్కకు నెట్టి
కామాంధుడి కోర్కెలు గుర్రమెక్కితే ...
నా పతకాలకి తొడిగే కనకం
శునక చేష్ట బుద్ధులకు అట్టుడికి
పాప పంకిలంతో మలినమైపోతుంది
ఒకప్పుడు విజయగర్వంతో ఉప్పొంగిన
ఈ జాతి జాతీయ పతాకం
నిజంగా సిగ్గుపడి తలదించుకోదా?

మల్ల యుద్ధంలో
ప్రపంచాన్ని ఓడించి
విశ్వవిజేతగా నిలిపినపుడు
ఈ మువ్వన్నెల జెండా రెపరెపలాడుతుంటే
మమ్మల్ని యోధానుయోధురాలిగా
కీర్తించిన వాణ్ణి ఒక్కసారి ఈడ్చుకురండి
గౌరవానికి గౌను తొడిగి మరీ
ఈ క్రీడా పుత్రికను విజయ పతాకంతో
వినువీధుల్లో ఊరేగించారు
టపాసులు కాల్చి మరీ
స్వాగత సత్కారాలూ సన్మానాలూ
సంబరాలూ చేసినవాళ్ళని
ఒక్కసారి మా ముందుకి తీసుకురండి

ఒంటి చేతులతో
బంగారు పతకాన్ని తెచ్చి
భరతమాత మెడలో అలంకరించిన
ఈ పోరాట మల్ల యోధినులు




భరతగడ్డపై పుట్టిన మట్టిలో మాణిక్యాలు

కటిక నేలపై కఠోర దీక్ష చేస్తున్న చోటే
వాణ్ణి ఒక దోషిగా నిలబెట్టండి
లేదంటే ఒకప్పుడు
సగర్వంతో తలెత్తిన చోటే
ఇప్పుడు గర్వభంగమై
ఈ లోకం సిగ్గు పడుతుంది!

\- రెడ్డి శంకరరావు

## ప్యాసింజర్ ఆటో



అణగారిన వర్గాల ఐరావతం
బతుకు పోరుకు తోటి బాటసారి
అంటూ ముట్టూ తెలియని ఆదర్శవాది
సమానత్వం పాటించే సామ్యవాది
పల్లె జీవుల పవిత్ర బతుకు సారథి

నలుగురైదుగురు కెపాసిటైనా
పదైదు మందిని పట్టక కుక్కినా
కిక్కురుమనకుండా నక్కినట్టుంటది
ఎక్కితే ఇంకొక్కరికి చోటుందంటది
బతుకు జీవుడా అంటూ
బాధపడక ముందుకు సాగుతుంటది
ఆపద వస్తే అంబులెన్స్ అవుతది
గతుకుల రోడ్డుపై ఉక్కు గుర్రమైతది

పట్టని నడుమును పట్టిస్తది
పట్టిన నడుమును విడిపిస్తది
పంట పొలమోనికి నేస్తమైతది
పండిన పంటకు అంగడైతది
అలసిన దేహాలకు ఆసరైతది
అమాసపున్నానికి అలిగి ఆగిపోతుంది
ఆయిల్ గ్రీస్ పెడితే లేసి పరుగు తీస్తది

అతుకుల బతుకుకు ఆదేరవైతది
ఆదరించిన యజమానికి
ఆస్తులు కూడబెట్టకున్నా?
ఆకలి తీర్చే అన్నమైతది!

\- డా.ఎడ్ల కల్లేశ్,

## మల్లాది బాలాత్రిపుర సుందరమ్మ కి నివాళు లర్పించిన ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు..



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు. మాతృమూర్తి మల్లాది బాలాత్రిపుర సుందరమ్మ 01/05/2023 తేదీన స్వర్గస్తులయ్యారు 12 వ రోజు సందర్భంగా. వారి స్వగృహం నందు గోదాన కార్యక్రమం కుటుంబ సభ్యులతో చేయడం జరిగింది అలాగే మల్లాది విష్ణు మాతృమూర్తికి ప్రముఖులు నివాళులర్పించారు.విష్ణు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన. కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు.. కొంతమంది పెద్దలు విచ్చేసి వారికి మనోధైర్యన్ని తెలిపారు.

## సమస్యలు పరిష్కరించేదుకు నేనున్నా.. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా...

### సమస్య ఏది అయినా నా దృష్టి లో కి తీసుకురండి: ఎంపీ కేశినేని నాని



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: పార్లమెంట్ పరిధిలోని గ్రామాలకు వాటర్ ట్యాంకర్ లను పంపిణీ చేసిన విజయవాడ ఎంపీ కేశినేని నానిగ్రామాల్లో తాగునీటి అవసరాల కోసం ఒక్కో గ్రామ పంచాయతీకి రూ. 2.50 లక్షల వ్యయంతో ఎంపీ నిధులతో వాటర్ టాంకర్లను అందించిన ఎంపీ కేశినేని నానితొలి విడతగా నందిగామ నియోజకవర్గ కంచికచర్ల మండలానికి 11 ట్యాంకర్లను పంచాయతీ కార్యదర్శులకు అందించిన ఎంపీ కేశినేని నానికేశినేని నాని, విజయవాడ ఎంపీత్వరలోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ఎంపీ నిధులతో వాటర్ ట్యాంకర్లు అందిస్తాంభారతదేశంలో ఎప్పుడూ, ఎక్కడ లేని విధంగా విజయవాడ పార్లమెంట్ పరిధిలో అన్ని గ్రామాల్లో నీటి ఎద్దడినీ నివారణ కోసం మంచినీటి ట్యాంకర్లు పంపిణీ చేస్తున్నాంపార్టీలకు, కులమతాలకు అతీతంగా అన్ని గ్రామాల ప్రజలు ఈ ట్యాంకర్లు ఉపయోగించుకోవాలితొలి విడత లో భాగంగా 112 ట్యాంకర్లు మంజూరయ్యాయి, అందులో భాగంగా 11 ట్యాంకర్లు అందజేశాంసుమారు 10 కోట్ల రూపాయలు ఖర్చు తో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం.ఏ.కొండూరు మండలంలో కిడ్నీ బాధిత గ్రామాల్లో 5 వేల లీటర్ల కెపాసిటీ ఉన్న ట్యాంకర్లను అందిస్తున్నాంఈ కార్యక్రమంలో సహకరించిన జిల్లా కలెక్టర్, అధికారులకు ధన్యవాదాలుపార్లమెంట్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్నా తీర్చేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తాను అనీ కేశినేని నాని అన్నారు.

## హిందీ ఛత్రపతి ఘన విజయం సాధించాలని పలు ఆలయాల్లో పూజలు నిర్వహించిన వినాయక్ అభిమానులు




డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,ప్రజాపాలన ప్రతినిధి: రావులపాలెం.మాస్ పల్స్ బాగా తెలిసినమెగా డైరెక్టర్ వివి వినాయక్ దర్శకత్వంలో విడుదల అవుతున్న హిందీ ఛత్రపతి సంచలన విజయం సాధించాలని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అభిమానులు ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్ తనయుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా తెలుగు ఛత్రపతిని హిందీలో రీమేక్ గా ప్రముఖ సినీ దర్శకుడు వివి వినాయక్ దర్శకత్వంలో తెరకెక్కించిన ఛత్రపతి మూవీని హిందీలో రిలీజ్ సంధర్భాన్ని పురస్కరించుకుని మండలంలోని ఈతకోట గ్రామంలో శుక్రవారం నాడు పలు ఆలయాల్లో వివి వినాయక్ సేవా యూత్ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆలయాల్లో శివాలయంలో రామాలయంలో వినాయక్ గోత్ర నామాలతో పూజలు చేయించారు అనంతరం వినాయక్ సేవా యూత్ సర్కిల్ సభ్యులు గంద్రోతు వీరగోవిందరావు. గంద్రోతు దుర్గాసురేష్ మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ హీరోగా బెల్లంకొండ సురేష్ నిర్మాతగా ఆది చిత్రంతో దర్శకత్వ జీవితాన్ని ఆరంభించిన వివి వినాయక్ 2003లో అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుని అగ్ర హీరోలు చిరంజీవి. బాలకృష్ణ. వెంకటేష్. యువ హీరోలు అల్లు అర్జున్. రవితేజ. ప్రభాస్. అఖిల్. రామ్ చరణ్. నితిన్ .సాయిధరమ్ తేజ్ లాంటి నటులతో అనేక విజయవంతమైన చిత్రాలను రూపొందించి ఘన విజయాలను సాధించారన్నారు సమాజానికి మంచి మెసేజ్ ఉన్న చిత్రాలను వినాయక్ అందించారన్నారు 2005లో ఎస్ ఎస్ రాజమౌళి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెలుగులో సూపర్ హిట్ గా నిలిచి అఖండ విజయం సాధించిన ఛత్రపతి మూవీని వివి వినాయక్ దర్శకత్వం వహిస్తూ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా విజయేంద్ర ప్రసాద్ అందించిన కథతోహిందీలో ఛత్రపతిని రిమేక్ చేశారని పెన్ స్టూడియోస్ నిర్మాణ సంస్థలో జయంతి లాల్ గడ నిర్మించిన హిందీ ఛత్రపతి శుక్రవారం విడుదలవుతున్న ఆ చిత్రం దర్శకుడు వినాయక్ కి. హీరో సాయి శ్రీనివాస్ కి చిత్ర యూనిట్ కి నిర్మాతలకు ఘన విజయం సాధించి మంచి పేరును తెచ్చిపెట్టాలని వినాయక్ అల్ ది బెస్ట్ చెప్పి శుభాకాంక్షలు తెలియజేశారు

## సహకారంతోనే ఆహార, ఆర్థికాభివృద్ధి



విజయవాడ పశ్చిమగోదావరి జిలామన పీఏసీయస్ లలో రాజకీయ జోక్యం పెరిగింది. విదేశీ కార్పొరేట్ ఆదిపత్యంతో సంపద తరలిపోతుంది. దీంతో ఇటీవలే దేశంలో 2లక్ష్యల పాక్స్ ల ఏర్పాటుకు కేంద్రం శ్రీకారం చుట్టింది. తెలంగాణ ప్రభుత్వం కసరత్తు ఆరంభించింది. వీటిని చిత్తశుద్ధితో అమలు చేస్తేనే, ఆహార, ఆర్థికాభివృద్ధి జరుగుతుంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని 399 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ( ప్యాక్స్ ) నష్టాలపాలయ్యాయని లెక్క. మరెన్నో నష్టాల ఊబిలో కూరుకుపోయాయని తెలుస్తోంది. ఆంధ్రలో కర్నూల్, కడప, అనంతపురం, ఏలూరు డీసీసీబీలు పూర్తిగా చతికిలపడ్డాయని గతంలో అదికారులే ముఖ్యమంత్రికి నివేదించడం విచారకరం. ప్రభుత్వరంగ సంస్థలను, వాటి ఆస్తులను కబ్జా చేసి, వినియోగదారీ సాంస్కృతిక ఆధిపత్యంతో, దేశ ప్రజలను తమ సరుకుల వినియోగదారులుగా మార్చి, ప్రైవేట్ రంగ కార్పొరేట్ కంపెనీలు, వ్యాపార సంస్థలు తమ లాభాలను పెంచుకుంటున్నాయి. తెలంగాణలో సుమారు లక్షన్నర మంది గ్రామీణ రైతులు, ఇతర ఉత్పత్తిదారులు వాటాదారులుగా 500కు పైగా కంపెనీలు ఏర్పడ్డాయి. ఈ సహకార సంఘాలు పని చేస్తున్న గ్రామాల్లోనూ రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. పాక్స్ పై రాష్ట్ర ప్రభుత్వ, రాజకీయనేతలు ఏదో రూపంలో అజమాయిషీ కొనసాగిస్తున్నారు. మన వ్యవసాయ రంగంలోకి విదేశీ బహుళజాతి కంపెనీలు, వ్యాపార సంస్థలు ప్రవేశించాయి. వ్యవసాయ ఉపకరణాల రంగంలో మెజారిటీ వాటాను ఆక్రమించాయి. విత్తన రంగంపై ఆధిపత్యం పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్, రిటైల్, ఆన్ లైన్ రంగంలో ప్రవేశించాయి. వేగంగా చిన్న పట్టణాలకూ విస్తరిస్తున్నాయి. దేశీయ బడా రిటైల్ కంపెనీలు, విదేశీ బహుళ జాతి కంపెనీల్లో జూనియర్ భాగస్వామ్యం, విలీనమవుతున్నాయి. గత తెల్లదొరలు మన సంపాదన దోచుకున్న జ్ఞాపకాల నేపథ్యంలో, దేశీయ ఆహార, ఆర్థిక వ్యవస్థ దివాళా తీస్తే, ఆహార భద్రత, రాజకీయ రంగాలకు ముప్పే. ఈ స్థితిలో దేశ వ్యాప్తంగా 5 ఏళ్లలో పీఏసీఎస్ ల ఏర్పాటు లక్ష్యాన్ని ఇట్టివలే కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది. తెలంగాణ ప్రభుత్వం కసరత్తు ఆరంభించింది. అయితే వీటిని చిత్తశుద్ధితో పూర్తి చేయాలి. అన్ని రకాల చర్యలతో, ఆహార – ఆర్థిక సంక్షోభం రాకుండా అడ్డుకుంటేనే, దేశాభివృద్ధి జరుగుతుంది.

## మంత్రి కాకాణి సహకారంతో పలు అభివృద్ధి పనులు పరుగులు: సర్పంచ్ అలపాక శ్రీనివాసులు



నెల్లూరు పశ్చిమగోదావరి జిలాముత్తుకూరు మండలం పంటపాలెం గ్రామపంచాయతీలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సహకారంతో పలు అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. ఈ పనులన్నీ గ్రామ సర్పంచ్ అలపాక శ్రీనివాసులు పర్యవేక్షణలో జరుగుతున్నాయి. గత నెలలో "గడపగడపకు మన ప్రభుత్వం" పాల్గొనేందుకు వచ్చిన మంత్రి కాకాణి కి గ్రామస్తులు సమస్యను విన్నవించారు. వెంటనే స్పందించిన మంత్రి కాకాణి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిధులు 20 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి కాకాణి మంజూరు చేసిన 20 లక్షలు, పంచాయతీ సర్వసాధారణ నిధులు 20 లక్షలు మొత్తం 40 లక్షలతో గ్రామంలోని మంగళ గుంట కాలనీ, సివి శేషారెడ్డి కాలనీ అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నారు. తమ సమస్యలకు వెంటనే స్పందించి పలు అభివృద్ధి పనులు మంజూరు చేయించిన మంత్రి కాకాణి కి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అలపాక శ్రీనివాసులు మాట్లాడుతూ.... గ్రామపంచాయతీ పరిధిలో ఎక్కడ ఏ సమస్య లేకుండా మిగిలిపోయిన పనులన్నీ పూర్తి చేసి పంచాయతీని మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేసి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చే ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం గత నెలలో గ్రామ పంచాయతీకి ప్రైజ్ మనీ ప్రకటించారని తెలిపారు. ఈ ప్రైజ్ మనీ పంచాయతీ కార్యదర్శి కి అందజేశారని తెలిపారు. గ్రామపంచాయతీకి సమీప కంపెనీలు జెమిని పామాయిల్ కంపెనీ సిఎస్ఆర్ నిధులు వాటర్ ట్యాంక్ ట్రాక్టర్ ను అందజేశారని తెలిపారు. ఈ ట్రాక్టర్ ను మంత్రి కాకాణి చేతుల మీదుగా ప్రారంభిస్తామని ఆయన తెలిపారు

## సి.ఆర్. మీడియా అకాడెమి ఆధ్వర్యం లో శనివారం ప్రముఖుల ప్రత్యేక ఉపన్యాసాలు



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : సి.ఆర్. మీడియా అకాడెమి ఆధ్వర్యం లో ఆన్ లైన్ అవగాహన తరగతులు నిర్వహణ లో భాగంగా ఈ శనివారం (13.05.23) వాసిరెడ్డి అమరనాధ్ ఉదయం 8 గంటల నుంచి 9 వరకు, ఉదయం 9 నుంచి 10 గంటలవరకు సీనియర్ జర్నలిస్టు జి. వల్లీశ్వర్ లు ప్రసంగిస్తారని ఆ సంస్థ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ఒక ప్రకటన లో తెలిపారు. సి.ఆర్. మీడియా అకాడెమి ఆధ్వర్యం లో నిర్వహించబడుతోన్న జర్నలిజంలో డిప్లొమా కోర్సు విద్యార్థులకు, ఇతర వర్కింగ్ జర్నలిస్టులకు ఆన్ లైన్ లో అవగాహన తరగతులు సి.ఆర్. మీడియా అకాడెమి ప్రతి శనివారం నిర్వహిస్తున్న సంగతి తెల్సిందే. అదే క్రమంలో ఈ శనివారం కూడా ప్రముఖులచే అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు కొమ్మినేని శ్రీనివాస రావు తెలిపారు. ప్రముఖ విశ్లేషకుడు, విద్యావేత్త, వ్యక్తిత్వ వికాస నిపుణులు వాసిరెడ్డి అమర్ నాథ్ "మాధ్యమాలు– విశ్వసనీయత" అంశం పై ప్రత్యేక ప్రసంగం చేస్తారని, అదే విధంగా "జర్నలిజం – నైతికత" అనే అంశం పై జి. వల్లీశ్వర్ ప్రత్యేక ఉపన్యాసం ఇస్తారని ఛైర్మన్ ఆ ప్రకటన లో తెలిపారు. జి. వల్లీశ్వర్ ఆంధ్ర పత్రిక' విలేకరిగా కెరీర్ ప్రారంభించి బ్యూరో చీఫ్ స్థాయికి ఎదిగారు. తొమ్మిది లోక్ సభ ఎన్నికలను, ఏడు శాసనసభ ఎన్నికలను, రాజ్యసభ కార్యకలాపాలను రిపోర్ట్ చేసిన అనుభవం వారి స్వంతం. ముఖ్యమంత్రులు వై ఎస్ రాజశేఖర రెడ్డి కి, రోశయ్య కి మీడియా సలహాదారుగా పనిచేశారు. రచయితగా, అనువాద రచయితగా పలు పుస్తకాలను ఆయన రచించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుండి ఉత్తమ జర్నలిస్టుగా అవార్డు, ఏలూరు ప్రెస్ ఫోరం నుండి 'గోల్డెన్ పెన్'అవార్డు లను ఆయన పొందారు. ప్రస్తుతం – 'ఎమెస్కో ' పుస్తక ప్రచురణ సంస్థలో 'విషయ సమన్వయ కర్త 'గా రచనా వ్యాసంగంలో కార్యకలాపాలు సాగిస్తున్నారు. సివిల్ సర్వీసెస్ అభ్యర్థులకు పలు సబ్జెక్టు లలో శిక్షణ ఇచ్చిన అనుభవం తో పాటు, హైదరాబాద్, విజయవాడ లలో స్కూళ్లను నిర్వహిస్తూ విద్యా రంగానికి ఎనలేని కృషి చేస్తోన్న వ్యక్తిత్వం వాసిరెడ్డి అమర్ నాథ్ స్వంతం. వ్యక్తిత్వ వికాస నిపుణులైన వీరు ఆ అంశం పై పలు ప్రసంగాలు శిక్షణ ను ఇచ్చారు. ఈ ఇరువురు ప్రముఖుల ప్రత్యేక ఉపన్యాసాలను వర్కింగ్ జర్నలిస్టులు, జర్నలిజం లో డిప్లొమా కోర్సు చేస్తోన్న అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సి.ఆర్. మీడియా అకాడెమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ఆ ప్రకటన లో కోరారు.

## ఘనంగా బాలినేని, సచిదేవి దంపతుల వివాహ దినోత్సవ వేడుకలు



కనిగిరి :ప్రజాపాలన ప్రతినిధి: ప్రకాశం జిల్లా సీనియర్ వైకాపా నాయకులు, మాజీ మంత్రివర్యులు, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులు రెడ్డి, ధర్మపత్ని సచిదేవి దంపతుల 39వ వివాహ దినోత్సవ వేడుకలు హైదరాబాదులోని బాలినేని నివాసంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ బాలినేని శ్రీనివాసులు రెడ్డి, సచిదేవి దంపతుల చేత కేకును కట్ చేయించారు. బాలినేని దంపతులకు దారపనేని వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి చిన్ని శ్రీకృష్ణుని ప్రతిమను బహుకరించారు . వీరిద్దరి వైవాహిక జీవితము ఆనందంగా అహల్లాదంగా కొనసాగాలని భవిష్యత్తులో ఇటువంటి వివాహ దినోత్సవ వేడుకలు ఇంకా ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని దారపనేని చంద్రశేఖర్ పేర్కొన్నారు. తమ వివాహ దినోత్సవానికి ఎంతో శ్రద్ధతో, అభిమానంతో విచ్చేసిన దారపనేనికి బాలినేని దంపతులు అభినందనలు తెలిపారు.

## ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 22 లక్షలతో మాతమ్మ గుడి భూమి పూజ



రైల్వే కోడూరు పశ్చిమగోదావరి జిలా:అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలంలో ముక్కా వారిపల్లె అరుంధతి వాడ గ్రామం లో 22 లక్షలతో మాతమ్మ గుడి కి భూమి పూజ చేసిన ముక్కా రూపానంద రెడ్డి గారి సతీమణి ముక్కా వరలక్ష్మి . ఈ కార్యక్రమం లో ముక్కవారిపల్లి సర్పంచ్ అరవ శ్రీధర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామంలో మహిళలు మాట్లాడుతూ మేము కలలో కూడా ఊహించని విధంగా మా ఊరికి మాతమ్మ గుడి కట్టాలి అని అడగంగానే ఎంతో పెద్ద మనసుతో మా గ్రామంలో 22 లక్షలతో మాతమ్మ గుడి భూమి పూజ చేయడం జరిగింది ఈ రోజు మొక్క రూపానంద్ రెడ్డి గారికి వారి పుత్రుడు అయినటువంటి సాయి వికాస్ రెడ్డి గారికి మరియు రూపానంద రెడ్డి గారి సతీమణి వరలక్ష్మమ్మ గారికి మా గ్రామస్తులందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు అని చెప్పడం జరిగింది.

## వైభవంగా జరిగిన అష్టమి పూజలు



చిత్తూరు జిల్లా పశ్చిమగోదావరి జిలా: నగరి పట్టణంలోని కరకంతేశ్వర ఆలయములో వెలసియున్న కాలభైరవ స్వామి వారికి అష్టమి సందర్భంగా ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. శుక్రవారం పర్వదినాన రాహుకాల పూజలు విశేషంగా జరిగినాయి . పాలు పెరుగు పంచామృతం చందనము పన్నీరు మొదలగు వాటితో అభిషేక అర్చనలు జరిగింది. పలు రకములైన పుష్పములతో స్వామివారికి దేదీప్యమానముగా అలంకరించారు పుష్ప మాలలు వడమాలలతో అలంకరణ భక్తులను ఆకర్షించాయి. పూజల అనంతరము విచ్చేసిన భక్తులందరికీ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆదిఖ సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వహకులు కమిటీ సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు

## జీవో నెంబర్ 1ని కొట్టివేసిన ఏపీ హైకోర్టు..: హర్షం వ్యక్తం చేసిన టిడిపి నాయకుడు అహ్మాద్ అలీ



ఎన్టీఆర్ జిల్లా పశ్చిమగోదావరి జిలా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు అహ్మాద్ ఆలీ ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు .జీవో నెంబర్ 1 పై ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రజల విజయం..జీవో నెంబర్ 1 పై హై కోర్టులో న్యాయ పోరాటం చేశాం.సీనియర్ కౌన్సిల్ జంధ్యాల రవి శంకర్ బలంగా వాదనలు వినిపించారు.. జీవో నెంబర్ 1 ద్వారా ప్రజల హక్కులను కాలరాసే ప్రయత్నం ఎపి ప్రభుత్వం చేసింది. పోలీసు రాజ్యం ద్వారా .ప్రజాసంఘాల,ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కులని అనుకోవడంసరికాదు.ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు గౌరవం ఇవ్వాలి. వైయస్ జగన్ ప్రజా వ్యతిరేఖ విధానాలపై తెలుగుదేశం పార్టీ రాజీలేని పోరాటం ఇకపై కూడా కొనసాగుతుంది అన్నారు..ఎపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలను. తెలుగుదేశం పార్టీ ద్వారా ప్రజలకు మేలు జరిగే విధంగా నిరంతరం పోరాడుతుందని.. సైకో ప్రభుత్వం తీసుకొచ్చిన రాష్ట్ర ప్రజలకు పనికిరాని జీవోలను నాయి స్థానంలో కొట్టివేయడంతో రాష్ట్ర ప్రజానీకం నాయిస్థానంపై గౌరవం పెరిగిందని టిడిపి నాయకులు పత్రిక ప్రకటన ద్వారా..అహ్మాద్ ఆలీ .....తెలిపారు

## వైద్యుడు దేవుడితో సమానం అనటానికి నిదర్శనం ఈ డాక్టర్ బాబు: డా. మణికంఠ



శ్రీకాకుళం :ప్రజాపాలన ప్రతినిధి: మన్యం జిల్లా పాలకొండకు చెందిన శ్రీనివాసరావు శస్త్ర చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలలో గురువారం చేరారు. అత్యవసర పరిస్థితులలో అరుదైన ఏబీ నెగెటివ్ అవసరంకాగా, కుటుంబ సభ్యులు, న్యూ బ్లడ్ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు ను సంప్రదించగా సామాజిక సేవలో ముందుండే శ్రీకాకుళం ప్రభాస్ సూర్య ద్వారా విషయం తెలుసుకున్న భామిని పిహెచ్.సి కి చెందిన డాక్టర్ ఫణి కుమార్ తన ఏబీ నెగిటివ్ రక్తపు సిరాను దానం చేసి ప్రాణాలు కాపాడి మాట్లాడుతూ వైద్యం అనేది పవిత్రమైన వృత్తి అని, వాస్తవానికి అది వృత్తి కాదు, బాధ్యతని, సాటి మనిషి ప్రాణాల్ని కాపాడటం అంటే అది దైవకార్యం తో సమానమని, దాన్ని ఓ పనిగా ఎలా భావించగలం.? తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని భామిని పిహెచ్.సి డాక్టర్ ఫణి కుమార్ అన్నారు. అనంతరం ప్రభాస్ సూర్య, న్యూ బ్లడ్ బ్యాంకు మేనేజర్ డా. మణికంఠ లు మాట్లాడుతూ వైద్యుడు దేవుడితో సమానం అనటానికి నిదర్శనం ఈ డాక్టర్ బాబు అని, విపత్కర పరిస్థితుల్లో ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా సేవలందించిన ప్రతి వైద్యునకు పాదాభివందనమని, రక్త దాతలు ఎప్పుడూ ప్రాణ దాతలే నని, యువత రక్తదానానికై ముందుకు రావాలన్నారు. ఈ మహోత్తర కార్యక్రమ భాగంలో డా. మణికంఠ, బ్లడ్ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ వెంకట రమణ, ప్రభాస్ సూర్య, శివ, నంది ఉమా శంకర్ పాల్గొన్నారు.

# ఈనెల 22 వ తేదీన మచిలీపట్నంలో సిఎం పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు



మచిలీపట్నం కలెక్టరేట్ మే 11 ప్రజాపాలన :కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నం లో ఈ నెల 22వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జరపనున్నపర్యటన నేపథ్యంలో శరవేగంగా జరుగుతున్న ఏర్పాట్లను మాజీ మంత్రివర్యులు, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్నివెంకట్రామయ్య (నాని) జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, మచిలీపట్నం నగర పాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మతో కలిసి శుక్రవారం ఉదయం పర్యవేక్షించారు.మొదటిగా సీఎం బహిరంగ సభ ప్రాంగణం కోసం నిర్దేశించబడిన చిలకలపూడి ఈతకొలను సమీపంలో గలఎనిమిదిన్నర ఎకరాల భారత్ స్కౌట్స్, గైడ్స్ ప్రాంతీయ శిక్షణ శిబిర మైదానాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి. రాజబాబు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లోని హెలిపాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈనెల 22వతేదీన మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భూమి పూజ నిర్వహించి ఓడరేవు నిర్మాణపనులు లాంఛనంగా ప్రారంభిస్తున్న నేపథ్యంలో సభ ప్రాంగణం, ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో పరిశీలించి ఏర్పాట్ల గురించిసమీక్ష అధికారులతో చేశారు. స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగే ప్రాంతాన్ని పరిశీలించి.. భద్రతాఏర్పాట్లు పటిష్టంగా వేగవంతం చేయాలని పోలీస్ అధికారులను కోరారు. తర్వాత స్థానిక గిలకలదిండిలో రూ.348 కోట్లతో ఫిషింగ్ హార్బర్ వద్ద జరుగుతున్న నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీ మ్యారీ టైం పేజ్ -1 ఫిషింగ్ హార్బర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.మునిరెడ్డి, సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ ఎన్ డి ఎస్ ప్రసాద్ లు ఫిషింగ్ హార్బర్ లో ప్రస్తుతం జరుగుతున్న పనులను మ్యాప్ ద్వారా కలెక్టర్ కు వివరించారు. సీమౌత్ ( సముద్రపు మొగ ) నుండి 3 కిలోమీటర్ల ప్రధాన కాలువ మార్గంలో 22 లక్షలక్యూబిక్ మీటర్ల పూడికను డ్రెడ్జర్ల సహాయంతో ఇప్పటికే 70 శాతం తవ్వకం పనులు పూర్తయినట్లు హార్బర్ అధికారులు వివరించారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పరిధిలో 28 ఎకరాలలో 23 భవనాలు నిర్మితమవుతున్నట్లు చెప్పారు. అందులోఆక్షన్ హాల్, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, గేర్ కటింగ్, రెస్ట్ హౌస్, పోలీస్ స్టేషన్, పెట్రోల్ బంక్, రోజుకి 3 వేల ఐస్ బ్లాకులను తయారుచేసే ఐస్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్, క్యాంటీన్, తదితర భవనాలు ఈ ప్రాంగణంలో నిర్మితమవుతాయని చెప్పారు. డ్రెడ్జింగ్పనులు 3.5 మీటర్ల లోతున, 10.50 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి త్రవ్వడం జరుగు తుందన్నారు తద్వారా రాబోయే 50 ఏళ్ల వరకు స్థానిక మత్స్యకారుల పడవలకు సముద్రపు మొగలో ఎటువంటి ఇసుక మేట అడ్డంకి లేకుండా చేపలవేటకు సురక్షితంగావెళ్లేందుకు వీలు పడుతుందన్నారు. సముద్ర మొగకు దక్షిణం వైపు గల కృష్ణా నది సిల్ట్ కారణంగా మొగ పూడికకు కారణంఅవుతున్నదని, దీని నివారణకు దక్షిణం వైపు 1240 మీటర్లు, ఉత్తరం వైపు 1150 మీటర్ల పొడవైన గోడ నిర్మించడంజరుగుతుందని అన్నారు. మత్స్యకారులు ఫిషింగ్ చేశాక దిగుమతి కోసం ఒకేసారి 600 బోట్లు నిలబెట్టుటకు 790 మీటర్ల 'కే'వాల్ కూడా నిర్మించడం ఈ ఫిషింగ్ హార్బర్ లో జరుగుతుందని, మత్స్య సంపద ఎగుమతి దిగుమతుల కోసం మరింత మెరుగైనసౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, ఈ పనులన్నీ ఫిషింగ్ హార్బర్ పరిసరాల్లో శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు.ఈ సందర్భంగా ఏపీ మ్యారీ టైం పేజ్ -1 ఫిషింగ్ హార్బర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. మునిరెడ్డి, సీనియర్ ప్రాజెక్టుమేనేజర్ ఎన్ డి ఎస్ ప్రసాద్ లు ఫిషింగ్ హార్బర్ లో జరుగుతున్న పనులను మ్యాప్ ద్వారా కలెక్టర్ కు వివరించారు. స్థానికిగిలకలదిండిలో సముద్రపు మొగ నుండి 3 కిలోమీటర్ల ప్రధాన కాలువ మార్గంలో 22 లక్షల క్యూబిక్ మీటర్ల పూడికను డ్రెడ్జర్లసహాయంతో ఇప్పటికే 70 శాతం తవ్వకం పనులు పూర్తయినట్లు వివరించారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పరిధిలో 28ఎకరాలలో 23 భవనాలు నిర్మితమవుతున్నట్లు చెప్పారు. అందులో ఆక్షన్ హాల్, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, గేర్ కటింగ్, రెస్ట్ హౌస్,పోలీస్ స్టేషన్, పెట్రోల్ బంక్, రోజుకి 3 వేల ఐస్ బ్లాకులను తయారు చేసే ఐస్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ యూనిట్, క్యాంటీన్, తదితరభవనాలు ఈ ప్రాంగణంలో నిర్మితమవుతాయని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న డ్రెడ్జింగ్ పనులు 3.5 మీటర్ల లోతున, 10.50లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి త్రవ్వడం జరుగు తుందన్నారు తద్వారా రాబోయే 50 ఏళ్ల దాకా మత్స్యకారులకు సముద్రపుమొగలో ఎటువంటి ఇసుక మేట అడ్డంకి లేకుండా చేపలవేటకు సురక్షితంగా వెళ్లేందుకు వీలు పడుతుందన్నారు. సముద్రమొగకు దక్షిణం వైపు గల కృష్ణా నది సిల్ట్ కారణంగా మొగ పూడికకు కారణం అవుతున్నదని, దీని నివారణకు దక్షిణం వైపు1240 మీటర్లు, ఉత్తరం వైపు 1150 మీటర్ల పొడవైన గోడ నిర్మించడం జరుగుతుందని అన్నారు. మత్స్యకారులు ఫిషింగ్ చేశాకదిగుమతి కోసం ఒకేసారి 600 బోట్లు నిలబెట్టుటకు 790 మీటర్ల 'కే' వాల్ కూడా నిర్మించడం ఈ ఫిషింగ్ హార్బర్ లోజరుగుతుందని, మత్స్య సంపద ఎగుమతి దిగుమతుల కోసం మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, ఈ పనులన్నీ శరవేగంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ కు వివరించారు.

## ఎండిఓ ఆఫీస్‌లో ఎస్సీ ఎస్టీ రైతులకు అవగాహన సదస్సు



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి :దళిత బహుజన రిసోర్స్ అండ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది ఈ సమావేశమునకు ఏరియా కోఆర్డినేటర్ గడ్డి పర్తి కోటి రత్నం గారు ఈ సమావేశం నిర్వహించారు ఎస్సీ ఎస్టీ రైతులను ఉద్దేశించి ప్రతి ఒక్క ఎస్సీ ఎస్టీ రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి సబ్సిడీపై ఏ విత్తనాలు ఇస్తున్నారు ఎరువులు పురుగుమందులు మొదలైన వాటి గురించి తెలుసుకోవాలన్నారు మనము ఏ పంట వేయాలి ఏ మందులు వేయాలి అనే విషయాలను అడిగి తెలుసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఏపీవో సిహెచ్ వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ రైతులు ఉపాధి హామీ పథకం నుండి వచ్చే పథకాలను ఉపయోగించుకోవాలన్నారు హార్టికల్చర్ కు సంబంధించి జామ మామిడి మునగా మొదలైన పంటలు వేసుకోవాలన్నారు ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని తెలియజేశారు మాట్లాడుతూ టి ఏ అల్లా బక్ష గారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలు తప్పనిసరిగా ఉపాధి హామీ పనులకు వెళ్లాలని ఎస్సీ ఎస్టీ రైతులకు భూమి ఉంటే భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఈసీ సిహెచ్ హరిత గారు మరియు బిఎఫ్టీ లక్ష్మీ గారు మండల స్థాయి ఎస్సీ ఎస్టీ రైతులు పాల్గొన్నారు

## మహానాడును విజయవంతం చేయాలన్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: ఈనెల 27, 28 తేదీలలో జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు-2023ను విజయవంతం చేయాలని లిరాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా లివేమగిరిలో మహానాడులి జరిగే ప్రదేశంలో శుక్రవారం టిడిపి నాయకులు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ భారీ సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు తరలివచ్చి మహానాడుని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జ్యోతుల నెహ్రూ, నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నవీన్ కొల్లు రవీంద్ర, దేవినేని ఉమామహేశ్వరావు,కళా వెంకట్రావు,గోరంట్ల బుచ్చయ్య చౌదరి,చింతకాయల అయ్యన్నపాత్రుడు,గొల్లపల్లి సూర్యారావు, కె ఎస్ జోవహార్, ఆదిరెడ్డి భవాని, గంటి హరీష్ మాధుర్,,ఆదిరెడ్డి వాసు, తదితరులు పాల్గొన్నారు

# నీట మునిగిన పంటకు పరిహారం ఇవ్వాలని గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద టీడీపీ శ్రేణుల ధర్నా



పల్నాడు జిల్లా .నరసరావుపేట. మే 12 (ప్రజా పాలన ప్రతినిధి): అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఉమ్మడి గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిలు, నాయకులు,కార్యకర్తలు కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు.రైతుల కష్టాలు పట్టించుకోకుండా మొద్దు నిద్రపోతున్న జగన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా టీడీపీ శ్రేణులు నినాదాలు చేశారు.టీడీపీ శ్రేణులు నినాదలతో కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది.ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జిలు పలువురు మాట్లాడారు. అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతన్నను ఆదుకోవాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా??చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ.....రైతు బిడ్డలకు అండగా తెలుగుదేశం పార్టీ నిలబడుతుందని,రైతు వ్యతిరేకి జగన్ రెడ్డి ప్రభుత్వం పై సమరానికి సిద్ధమని డా??చదలవాడ బాధిత రైతులకు భరోసానిచ్చారు.నారా చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతియని రైతుల సంక్షేమం కోసం ఇన్పుట్ సబ్సిడీలు, గిట్టుబాటు ధర,మద్దతు ధరల స్థిరీకరణ రైతు భరోసా,అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించడం వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు.రెండు సంవత్సరాలుగా అకాల వర్షం కారణంగా రైతులు సాగు చేసిన పత్తి,మిరప, పొగాకు,మొక్కజొన్న వంటి పంటలు అకాల వర్షలకు దెబ్బతిన్నాయని నష్టపోయిన పంటలను అంచనా వేయడం లోనూ, నష్టపోయిన రైతులకు పరిహారం అందించడం లోనూ జగన్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని డా.చదలవాడ అరవింద బాబు మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలు,రైతులు,రైతు సంఘం నాయకులు ఎన్నిసార్లు ఉద్యమం చేసినా జగన్ రెడ్డి ప్రభుత్వానికి చలనం లేదని దున్నపోతు మీద వర్షం పడినట్లుగా వ్యవహరిస్తుందని ఎద్దేవా చేశారు.జగన్ రెడ్డికి పాలన చేత కాదని ప్రభుత్వ సలహాదారులు, వైసీపీ గుండాల చేతిలో కీలుబొమ్మగా మారారని వైసీపీ ప్రభుత్వం పీకల్లోతు అవినీతిలో కోరుకుపోయిందని డా.చదలవాడ అరవింద బాబు విమర్శించారు. వైసీపీ అవినీతి, అక్రమాలతో సమాజంలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు.జగన్ ప్రజల్లోకి వచ్చి తిరగాలంటే భయపడుతున్నారని పరదాల మాటున దాక్కొని బహిరంగ మీంటింగ్ లలకు పాల్గొంటున్నారన్నారు.పాలన చేతగాని ఒక అవినీతి,సమర్థ వ్యక్తి జగన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించి తప్పు చేశామని ప్రజల ఆవేదన చెందుతున్నారని డా.చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు.ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతులను ఇబ్బంది పెట్టిన ప్రభుత్వం మనుగడ సాగించదని రైతుల ఆగ్రహ జ్వాలల్లో జగన్ రెడ్డి ప్రభుత్వం కాలిపోతుందని అన్నారు.జగన్ రెడ్డి పాలనలో మాఫియాలు రాజ్యమేలు తున్నాయని ఎమ్మెల్యేలు,మంత్రులు, ఇసుక,గంజాయి, గుట్కా, మట్కా, ల్యాండ్,వైన్,మట్టి మాఫియాతో దోచుకు తింటున్నారని ఆరోపించారు. జగన్ రెడ్డి సంక్షేమం పేపర్లకే పరిమితం అవుతుందని అమ్మ ఒడి,విద్యా దీవెన,విదేశీ విద్య అర్హులకు ఏ ఒక్క సంక్షేమ పథకం అందటం లేదని విమర్శలు చేశారు.ప్రతిపక్ష పార్టీల ఉద్యమాలు అణిచివేయాలని జగన్ రెడ్డి తీసుకొచ్చిన జీ.వో నెంబర్ ఒకటి రద్దు ప్రజాస్వామ్యవాదులు సాధించిన విజయమన్నారు.అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన జగన్ రెడ్డి దిగిపోవాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.వైసీపీ నాయకులు అవినీతి,అక్రమాలలో కూరుకుపోయి జగనన్నే మా నమ్మకమని తిరుగుతున్నారని వేలకోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న జగన్ రెడ్డిని ప్రజలు ఎందుకు నమ్మాలని వైసీపీ నాయకులను ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు.వైసీపీ నాయకుల అతికించే స్టిక్కర్లు పీకేస్తున్నారని స్టిక్కర్లు పీకి వేస్తే సంక్షేమ పథకాలు తీసివేస్తామని వైసీపీ గుండాలు బెదిరిస్తున్నారని ప్రజలు తిరుగుబాటు చేస్తే వైసీపీ గుండాలు,జగన్ రెడ్డి పారిపోవాల్సి వస్తుందన్నారు.2024 ఎన్నికల్లో ప్రజలు జగన్ రెడ్డిని ఓడించి బెంగళూరు తరిమి కొడతారన్నారు.ఆంధ్ర రాష్ట్ర ప్రజల పంతం అవినీతి,అక్రమాల వైసీపీ పార్టీ అంతంతో ముగుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా నియోజకవర్గ ఇంఛార్జీలు,మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు,టీడీపీ నాయకులు,రైతు నాయకులు,సంఘాలు పాల్గొన్నారు.

## నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన ఐగ్రో ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు

పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 12. (ప్రజాపాలన ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం 2023 శుక్రవారంప్రకటించిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ




ఎడ్యుకేషన్ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన ఐగ్రో అంతర్జాతీయ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు,సి.బి.ఎస్.ఇ పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి %ఎ%.మహేష్ కుమార్ 565 మార్కులు, రెండోవ స్థానం సాధించిన విద్యార్థిని కె . వర్షిత 525 మార్కులు, మూడవ స్థానం సాధించిన విద్యార్థి విడదల అభినయ సాయి 522 మార్కులు,ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పల్లబోతుల వెంకట్ మాట్లాడుతూఇగ్రో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు 15 మంది పరీక్షలు వ్రాయగా, వారిలో 15 మంది ఉత్తీర్ణత సాధించటం, విద్యార్థిని,విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు, అడ్మినిస్ట్రేషన్ సిబ్బందికి,నాన్ టీచింగ్ సిబ్బందికి, ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. పాఠశాల వైస్ చైర్మన్ పల్లబోతుల మురళీ మాట్లాడుతూ పల్నాడు జిల్లా నరసరావుపేట ఐగ్రో ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థిని,విద్యార్థుల మీద ఎటువంటి ఒత్తిడి పెట్టకుండా సరళమైన విధానాలతో బోధించి తాము ఈ ఫలితాలను సాధించామన్నారు ఈ క్రమంలో తమకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ దీవి శేషశాయి మాట్లాడుతూ మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు,వారికి బోధించిన టీచర్లకు అభినందనలు తెలియజేశారు.

## నర్సులను అభినందించిన ప్రజా ప్రతినిధులు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా జగ్గంపేట మండలం రాజపుడి గ్రామం ప్రభుత్వ ఆసుపత్రిలో జగ్గంపేట మండల అధ్యక్షులు అత్తలూరి నాగబాబు,జెడ్పీటీసీ%డ%వైయస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో నర్సులకు స్వీట్లు పంపిణీ చేసి అభినందనలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు దేవర రాజు, గొల్లపల్లి శ్రీను,చెరుకూరి జయరాజ్, ఆకుల శ్రీధర్, వైసీపీ నాయకులు నీలపల్లి అప్పారావు, కిలపర్తి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా సంస్కరణలతోనే ప్రభుత్వ బడుల పిల్లలకు స్టేట్ ఫస్ట్: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు విద్యలో తీసుకువచ్చిన సంస్కరణలతోనే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు చక్కటి ప్రతిభ కనపరిచి స్టేట్ ఫస్ట్ సాధించారని ప్రముఖ విద్యావేత్త ఒమ్మి రఘురామ్ అన్నారు. రాష్ట్ర చరిత్రలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు స్టేట్ ఫస్ట్ రావడం ఇదే మొదటిసారి అన్నారు. గత ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తే జగనన్న పేదల పక్షం నిలిచి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు బంగారు భవిష్యత్తు అందిస్తున్నారు అన్నారు. నాడు - నేడు ద్వారా అభివృద్ధితో పాటు ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి పేద పిల్లలకు ఉజ్వల భవిష్యత్ కల్పించారు అన్నారు.రాజపూడి జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో చక్కటి ప్రతిభ కనపరిచిన విద్యార్థుల ను జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల చంటిబాబు గారు వారి స్వగృహంలో సత్కరించారు. నియోజకవర్గ స్థాయిలో 585 మార్కులతో మొదటి స్థానం సంపాదించి నంగన అక్షయను సలువాతో సత్కరించారు. రాజపూడి పాఠశాలలో జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు, ప్రముఖ విద్యావేత్త ఒమ్మి రఘురామ్,సర్పంచ్ బూసాల విష్ణు మూర్తి ముఖ్య అతిథులుగా అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ మట్టిలో నుండే మణిక్యాలు వచ్చినట్టుగా రాజపూడి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారని, భవిష్యత్ లో ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్ళి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. పిఠాపురం డివిజన్ లో ద్వితీయ స్థానం సంపాదించిదన్నారు. ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని అభినందించారు. పిల్లలకు ఏ అవసరమైన సహకరిస్తామన్నారు. స్కూల్ కు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామన్నారు.

## పంటపాలెంలో సెంబ్ కార్ప్-ఎల్.వి.పి.ఈ.ఐ కమ్యూనిటీ ఐ కేర్ సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలు




నెల్లూరు ప్రజాపాలన ప్రతినిధి: ముత్తుకూరు మండలం పంటపాలెం గ్రామంలో గ్రామపంచాయతీ నందు సర్పంచ్ అలపాక శ్రీనివాసులు ఆధ్వర్యంలో సెంబ్ కార్ప్-ఎల్.వి.పి.ఈ.ఐ కమ్యూనిటీ ఐ కేర్ సౌజన్యంతో పేద ప్రజల కోసం ఉచిత కంటివెలుగు కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులకు పేద మహిళలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేయించి కంటి అద్దాలు అందజేస్తామని ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ డాక్టర్లు, వైద్య సిబ్బంది తెలిపారు. చిన్నచిన్న లోపాలున్న వారికి మందులు అందజేశారు. కంటి చూపు సమస్యతో బాధపడుతున్న వారికి త్వరలో కంటి అద్దాలు అందజేస్తామని ఈ సందర్భంగా ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ డాక్టర్లు, వైద్య సిబ్బంది తెలియజేశారు. గ్రామాల్లోని ఏ ఒక్కరు కంటి సమస్యతో బాధపడకూడదని ఉద్దేశంతో పేద ప్రజల కోసం కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్న కార్ప్-ఎల్.వి.పి.ఈ.ఐ కమ్యూనిటీ ఐ కేర్ సహకారం మరువలేనిదని గ్రామ సర్పంచ్ అలపాక శ్రీనివాసులు తెలిపారు. పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న సెంబ్ కార్ప్-ఎల్.వి.పి.ఈ.ఐ కమ్యూనిటీ ఐ కేర్ వారికి గ్రామం తరపున గ్రామ సర్పంచ్ అలపాక శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలపాక శ్రీనివాసులు, ఉప సర్పంచ్ తిన్నెలపూడి బ్రహ్మానందం, వైఎస్ఆర్సిపి నాయకులు, ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ డాక్టర్లు, వైద్య సిబ్బంది విటి భవాని, ఎఫ్ ఏ సులోచన, జరీఫా, పంచాయతీ కార్యదర్శి, వార్డ్ సభ్యులు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం... ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ తూర్పు నియోజవర్గం 7వ డివిజన్ బాబు జగజ్జీవన్ రావు హాల్ నందు దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర సీనియర్ నాయకులు కడియాల బుచ్చిబాబు,ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, డిప్యూటీ మేయర్. బెల్లం దుర్గ,ఎన్టీఆర్ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు కొరివి చైతన్య,స్థానిక డివిజన్ కార్పొరేటర్. మెరకనపల్లి మాధురి,8వ డివిజన్ ఇంచార్జ్ యలమంచిలిజయప్రకాష్,డివిజన్ అధ్యక్షులు వల్లమూడి సంపత్ గార్ల చేతుల మీదుగా ప్రారభించి ప్రజలకు అందించే వైద్య సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా బుచ్చిబాబు. మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం గా తూర్పు నియోజకవర్గ వైస్సార్సీపీ ఇన్ ఛార్జ్ దేవినేని అవినాష్ వారి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వియ్యపు అమర్నాథ్,వైస్సార్సీపీ నాయకులు కుటుంబరావు, ఎన్ ఎస్ యు ఐ. ఎన్ ఎన్ రాజు.,సొంగా రాజ్ కమల్,ఆగస్టీన్,బచ్చు మురళి,ధనారాజ్,సుభాషిణి,ఉదయ్,కొండా,అశోక్,శంకర్, నాగులు,హరీష్,సుజాత,చంద్రిక,ప్రేమ్,సుధీర్,చందన్,రాజు,సాయి మరియు డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



వినుకొండ ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలో ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు అంతర్జాతీయ దినోత్సవం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బుచ్చిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నైటింగేల్ ఈ దేశానికి గొప్ప వెలుగునిచ్చిందని మీ అందరూ ఆమెను ఆదర్శంగా తీసుకుని ఆమె సేవలను గుర్తించుకొని ఈ రోజున మీ అందరికీ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజే స్తున్నాను అదేవిధంగా ప్రజలకు మీరు అందిస్తున్న సేవలు మరువలేనియని ఆయన కొనియాడారు యనస్థియా డాక్టర్ రజాక్ గారు మాట్లాడుతూ డాక్టర్ కంటే ఎక్కువగా సమయం కేటాయించి నర్సులు 24 గంటలు ప్రజలకు సేవలు అందిస్తున్నారని వారిని అభినందించారు చివరిగా నర్సులు సేవలకు గుర్తింపుగా బహుమానాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన ఆరోగ్య మిత్ర ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బ్రిటిష్ కాలం నాటి నుండి సేవలు ఈ రోజున ప్రపంచ వ్యాప్తంగా విస్తరించడం వల్ల ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని ప్రభుత్వం కూడా వారి సేవలను గుర్తించి దేశ రాష్ట్రస్థాయిలో వారికి అవార్డులు ఇవ్వడం జరుగుతుందని కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వారి కుటుంబాలకు దూరంగా ఉండి మంచి సేవలను చేశారని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలు నాయక్ డాక్టర్ కీర్తన డాక్టర్ శ్రీనివాస రెడ్డి డాక్టర్ వెంకటేష్ ఫిజియోథెరపిస్ట్ బాలకృష్ణ హెడ్నర్స్ చిరంజీవిలు మరియు స్టాఫ్ నర్స్ రాణి ,సునీత లావణ్య లక్ష్మి సోమమ్మ జ్యోతి ల్యాబ్ టెక్నీషియన్ భాస్కర్ రెడ్డి తినీల్ రోజా హాస్పటల్ సిబ్బంది సాగర్ సుబ్బు వెంకటేష్ చివరిగా కేక్ కట్ చేసి సిబ్బందికి శీతల పానీయాలు అందజేయడం జరిగింది ఇతర సిబ్బంది పాల్గొని వాళ్ళని సత్కరించడం జరిగింది

# గంగమ్మకు సారె సమర్పించిన మేయర్ శిరీష కుటుంబ సభ్యులు

### కోలాహలంగా గంగజాతర ఉత్సవాలు : ఎమ్మెల్యే భూమన



తిరుపతి: ప్రజాపాలన ప్రతినిధి: తిరుపతి శ్రీతాతయ్యగుంట గంగమ్మకు శుక్రవారం ఉదయం తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష కుటుంబ సభ్యులతో సారె సమర్పించారు. పెద్దకాపు లేఅవుట్ లోని మేయర్ నివాసం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి దంపతులు, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్, ఉపమేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణ, కార్పొరేటర్లు, అధికారులు, బంధువులుతో కలిసి ఊరేగింపుగా బయలుదేరి గంగమ్మ ఆలయానికి బయలుదేరగా, కోలాటాలు, డప్పులు, సప్పరాలు, సన్నాయి వాయిద్యాల మధ్య, భక్తులు విచిత్ర వేషధారణలతో, కుటుంబ సభ్యులు ఆలయ ప్రదక్షిణగా వెళ్లి గర్భాలయంలో అమ్మవారికి శేష వస్త్రాలు, పసుపు కుంకుమలతో కూడిన గంగమ్మకు పట్టువస్త్రాలతో సారెను సమర్పించారు. గంగమ్మ ఆలయ పాలకమండలి చైర్మన్ కట్ట గోపియాదవ్, ఈవో మునికృష్ణయ్య, అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష మీడియాతో మాట్లాడుతూ విశ్వమంతా వ్యాపించిన తిరుపతి గంగమ్మజాతర జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని తెలిపారు. తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతిలో అంగరంగ వైభవంగా గంగమ్మ జాతర ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, కార్పొరేటర్లు, నగరపాలక అధికారులు సునీత, చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మోహన్, హరికృష్ణ, కె.ఎల్.వర్మ, తులసీ యాదవ్, సురేష్ యాదవ్, వివిధ హాస్పిటల్ డాక్టర్లు, వైయస్సార్ సిపి నాయకులు దొడ్డరెడ్డి సిద్ధారెడ్డి, పాలగిరి ప్రతాప్ రెడ్డి, భారీ ఎత్తున నగర ప్రజలు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి తెచ్చిన జీవో నెంబర్ 1 కి హైకోర్టులో చుక్కెదురు




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి –కొత్త నాగేంద్ర కుమార్ (నాగబాబు) మాట్లాడుతూ... ప్రజాక్షేత్రంలో పోరాటాలు చేస్తున్న చంద్రబాబు నాయుడు గారికి,యువ గళం పేరుతో జగన్ రెడ్డి అవినీతిని జనగళ మై వినిపిస్తూ లోకేష్ పాదయాత్రకు వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక తెచ్చిన చీకటి జి ఓ జీవో నెంబర్ 1 ని హైకోర్టు కొట్టివేయడం ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకను కాపాడటమే అన్నారు. జగన్ రెడ్డి రాక్షస పాలనను ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కడానికి తెచ్చిన చీకటి జీవో నెంబర్ 1 అన్నారు. జగన్ రెడ్డికి న్యాయస్థానాల్లో ఎన్నిసార్లు మొట్టికాయలు పడిన సిగ్గు రావడం లేదు అన్నారు. ప్రజల సొమ్మును న్యాయస్థానాల్లో కేసుల రూపంలో అనవసర ఖర్చు చేయడం ప్రభుత్వ ఖజానాకు నష్టం చేయకూర్చడమే అన్నారు. జగన్ రెడ్డి చేతకాని పాలనతో రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసి, అన్ని వర్గాల ప్రజలను పీడిస్తూ, రాష్ట్రాన్ని రావణకాష్టకం చేస్తున్నాడని విమర్శించారు.జగన్ రెడ్డి అవినీతిని, అరాచకాలను ప్రశ్నిస్తే తెలుగుదేశం పార్టీ నాయకులు పై కేసులు పెట్టడం, అర్ధరాత్రి అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యంలో మంచిది కాదన్నారు.జగన్ రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలు ఎన్ని అవలంబించినా చివరికి న్యాయస్థానాల్లో తలదించుకోక తప్పదు అన్నారు. జగన్ రెడ్డి చీకటి జీవోలకు తెలుగుదేశం పార్టీ భయపడే ప్రసక్తే లేదని, ప్రజల తరపున పోరాటానికి ఎప్పుడూ చంద్రబాబు గారు ముందుండి నడిపిస్తారని, చంద్రబాబు గారి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పసుపు సైన్యంలా పని చేస్తారన్నారు.బాబా సాహెబ్ అంబేడ్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన వ్యక్తి స్వేచ్ఛని, హక్కులను కాపాడటం కోసం తెలుగుదేశం పార్టీ ఏ పోరాటానికి అయినా సిద్ధం అని తెలిపారు.

## విద్యార్థులకు నోటు పుస్తకములు పంపిణీ చేసిన తాహసిల్దార్



హిందూపురం: ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణం త్యాగరాజనగర్ లోని మార్గదర్శి పాఠశాల నిర్వాహకులు కె. సాయికళ, కె. మాళప్ప ఆధ్వర్యములో నిర్వహిస్తున్న 25 వ సం. ఉచిత వేసవి బడి విద్యార్థులకు రాధాకృష్ణ బుక్ స్టాల్ నాగరాజు, కిరణ్ అందించిన నోటు పుస్తకములు,జనరల్ నాలెడ్జ్ పుస్తకములను హిందూపురం తాహసిల్దార్ డి. ప్రసాద్ పంపిణీ చేశారు. శుక్రవారం పాఠశాలలో కె . మాళప్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి తాహసీల్దార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. 25 సం.రాలుగా ఉచిత వేసవి బడులు నిర్వహిస్తున్న కె. సాయికళ –కె. మాళప్ప దంపతులను ఆయన అభినందించారు.ఓంకార్ రెడిమేడ్ షోరూం అధినేతలు కమల, ఓంప్రకాష్ ,రాజ్ కుమార్, కల్పేష్ కుమార్ విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కె. మాళప్ప,దాత సాఫ్ట్వేర్ ఇంజనీర్ శ్రీధర్ గౌడ్, ఉపాధ్యాయులు బి. యస్. కుమారి, మమత, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తది తరులు పాల్గోన్నారు.

## జిల్లాలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయడం లో అధికారులు విఫలం: గాలి రవిరాజ్



నంద్యాల ప్రజాపాలన ప్రతినిధి: జిల్లాలో మట్టి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయడం లో అధికారులు విఫలమైయ్యారని సిపిఐ (యంయల్) ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ ఆరోపించారు అనంతరం ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ నంద్యాల జిల్లా లోని రుద్రవరం వెలుగోడు బనగానపల్లె తమ్మరాజుపల్లె డోన్ బేతంచెర్ల గాజులపల్లె పాణ్యం అలాగే నంద్యాల పట్టణంలోని రాయమాల్పురం గ్రామం లో శ్మశానాని కూడా వదలకుండా మట్టిని యదేచ్ఛగా తరళిస్తుంటే అక్కడ ఉన్న అధికారులు మాత్రం తమకేమీ పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు నంద్యాల జిల్లా అయిన తరువాత జిల్లాలో మట్టి మాఫియా బియ్యం మాఫియా నేరాలు ఘోరాలు ఎక్కవైయ్యాయని వాటిని నియంత్రించాలంటే ఎప్పటికప్పుడు అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల వారు ఇంకా రెచ్చిపోతున్నారని ఇలాంటి సంఘటనలు జరిగిన వెంటనే వాహనాలను సీజ్ చేసి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇలాంటి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా రెచ్చిపోతున్నారని సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవడం లో అధికారులు విఫలమైయ్యారని ఆయన ఆరోపించారు అధికారులకు నాయకులకు సమనమయం లేకపోవడం వల్లే ఇలాంటి సంఘటనలకు వారు పూనుకున్నారని ఇకనైనా సంబంధిత అధికారులు ఇలాంటి వారిపై ఎప్పటికప్పుడు స్పందించి వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు

## లివర్ బాధిత బాలుడుకి ఆర్థిక సాయమందించిన స్ఫూర్తి సేవా సమితి



డోన్: ప్రజాపాలన ప్రతినిధి: కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన బోయ శ్రీరాములు శాంతి దంపతుల కుమారుడు ధనుంజయ నాయుడు అనే ఆరేళ్ళ వయసున్న చిన్న పిల్లవాడు లివర్ సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న స్ఫూర్తి సేవా సమితి సభ్యులు స్ఫూర్తి దాతల సహకారంతో ధనుంజయ నాయుడు వైద్య సహాయ నిమిత్తం 15000 వేల రూపాయల ఆర్థిక సాయంని బాబు తండ్రికి అందించారు. తన కుమారుడి వైద్యానికి సాయం అందించిన దాతలకు , స్ఫూర్తి సభ్యులకు బాలుడి తల్లితండ్రులు కన్నీటి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్ఫూర్తి సభ్యులు మాట్లాడుతూ దాతల సహకారంతో బాబు వైద్యానికి మరింత సాయం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు స్ఫూర్తి మధు, లక్మికాంత రెడ్డి, రాము, చంద్ర, కోచెర్వు వెంకటరాముడు, చిరు డిజిటల్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ



యాడారంప్రజాపాలన ప్రతినిధి: గ్రామంలో కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్న గారు సహాయ సహకారాలతో గౌడ సంఘం ఆధ్వర్యంలో డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు అలాగే బిజెపి నాయకులు పాల్గొన్నారు : ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు ముస్తాబాద్ రాయలింగం గౌడ్ ఉపాధ్యక్షులు కాసులబాద స్వామీ గౌడ్ సిద్దా గౌడ్ రాజా గౌడ్ కాషా గౌడ్ చిన్న రాజా గౌడ్ బాలరాజు గౌడ్ కిష్టా గౌడ్ శ్రీనివాస్ గౌడ్ కుమార్ గౌడ్ సత్య గౌడ్ పర్శ గౌడ్ స్వామి గౌడ్ శ్రీనివాస్ గౌడ్ అలాగే ఈ కార్యక్రమం బిజెపి నాయకులు పిడుగు శ్రీనివాస్ బట్టు భరత్ రాజ్ లక్కార్స్ మహేందర్ వర్మ శ్రీనివాస్ గౌడ్ కుమార్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## అదానీ-హిండెన్‌బర్గ్ వివాదం.. సెబీకి సుప్రీంకోర్టులో షాక్..

న్యూఢిల్లీ : అదానీ గ్రూప్ పై హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోపణలపై దర్యాప్తు పూర్తి చేయడానికి గడువును ఆరు నెలలపాటు పొడిగించాలని సెబీ చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. పని చేయడంలో హుషారుగా ఉండాలని తెలిపింది. ఓ బృందాన్ని ఏర్పాటు చేయాలని, ఆగస్టు రెండో వారం తర్వాత తదుపరి విచారణ జరుపుతామని, అప్పటికి నివేదికను సమర్పించాలని తెలిపింది. అంటే దర్యాప్తు కోసం గడువును మూడు నెలలు పొడిగించింది.అదానీ గ్రూప్–హిండెన్‌బర్గ్ రీసెర్చ్ వివాదంపై దర్యాప్తునకు గడువును మరో ఆరు నెలలు పొడిగించాలని సెబీ దాఖలు చేసిన పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. గడువును ఆరు నెలలపాటు పొడిగించలేమని స్పష్టం చేసింది. చేసే పనిలో కాస్త హుషారు ఉండాలని తెలిపింది. దర్యాప్తు కోసం ఓ బృందాన్ని ఏర్పాటు చేయాలని, కనీస గడువును ఆరు నెలలుగా నిర్ణయించలేమని చెప్పింది. ఆగస్టు రెండో వారం తర్వాత తదుపరి విచారణ జరుపుతామని, అప్పటికి నివేదికను సిద్ధం చేయాలని తెలిపింది. సెబీ నిరవధికంగా సుదీర్ఘ సమయాన్ని తీసుకోకూడదని, గడువును మూడు నెలలు మాత్రం పొడిగించగలమని తెలిపింది.

సుప్రీంకోర్టు నియమించిన జస్టిస్ (రిటైర్డ్) ఏఎం సప్రే కమిటీ నివేదిక సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి ఇటీవల చేరింది. ఈ విషయాన్ని ధర్మాసనం తెలిపింది. దీనిపై ఈ కమిటీ చేసిన పరిశీలనలను పరిశీలించిన తర్వాత మే 15న విచారణ జరుపుతామని తెలిపింది. దర్యాప్తు కోసం గడువును పొడిగించాలని సెబీ చేసిన విజ్ఞప్తిపై ఆదేశాలను మే 15న జారీ చేస్తామని తెలిపింది.

**పిటిషనర్ తరపు న్యాయవాదికి హెచ్చరిక**

పిటిషనర్, కాంగ్రెస్ నేత జయ ఠాకూర్ తరపున హాజరైన ఓ న్యాయవాదిని సుప్రీంకోర్టు హెచ్చరించింది. సెబీ విషయంలో రెగ్యులేటరీ ఫెయిల్యూర్ జరిగినట్లు కోర్టు చెప్పలేదని పేర్కొంది. “ఆరోపణలు చేసేటపుడు జాగ్రత్తవహించండి. స్టాక్ మార్కెట్ సెంటిమెంట్స్‌పై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. మీరు చేసిన ఆరోపణలపైనే దర్యాప్తు కోసం కమిటీని ఏర్పాటు చేశాం” అని తెలిపింది.అమెరికాలోని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ జనవరిలో విడుదల చేసిన నివేదికలో గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ కంపెనీలు దశాబ్దాలుగా అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఆరోపించిన సంగతి తెలిసిందే. స్టాక్ మేనిపులేషన్, అకౌంటింగ్ ఫ్రాడ్ జరుగుతోందని చెప్పిన సంగతి తెలిసిందే. దీనిపై సంయుక్త పార్లమెంటరీ సంఘం చేత దర్యాప్తు జరిపించాలని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. కానీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అందుకు నిరాకరించింది. అయితే అదానీ గ్రూప్‌పై సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. రెండు నెలల్లోగా దర్యాప్తు జరిపి, నివేదికను సమర్పించాలని సెబీని సుప్రీంకోర్టు మార్చిలో ఆదేశించింది. అదేవిధంగా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఏఎం సప్రే, మాజీ బ్యాంకర్లు కేవీ కామత్, ఓపీ భట్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని, సెక్యూరిటీస్ లాయర్ సోమశేఖర్ సుందరేశన్, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జేపీ దేవధర్‌లతో ఓ కమిటీని ఏర్పాటు చేసింది.



## త్రిష మళ్లీ జెట్ స్పీడ్ తో దూసుకొస్తుందే!

'పొన్నియన్ సెల్వన్' ఫ్రాంచైజీ సక్సెస్ తో అందాల త్రిష మళ్లీ రేసులోకి వచ్చేసింది. కోవిడ్ సహా పలు కారణాలతో కొంత కాలం దూరం జరిగిన అమ్మడు ఇప్పుడు మళ్లీ సీరియస్ గా సినిమాలు చేస్తుందని లైనప్ చూస్తేనే తెలుస్తుంది. గత మూడు నాలుగేళ్లగా అమ్మడి కెరీర్ చూస్తే ఏమంత బిజీగా లేదు. తాజాగా అమ్మడు చేతిలో నాలుగైదు సినిమాలు కనిపిస్తున్నాయి. ఇదే వేడిలో పొన్నియన్ సెల్వన్ సక్సెస్ అవ్వడం కెరీర్ కి ప్లస్ గా మారింది. ప్రస్తుతం 'రామ్ పార్ట్ వన్'..'లియో'లో..'శత్తురంగ్ వెట్టై-2' లో నటిస్తుంది. వీటితో పాటు 'ది రోడ్' అనే లేడీ ఓరియేంటెడ్ సినిమా చేస్తుంది. నాలుగేళ్ల క్రితం ఇదే వేగంలో సినిమాలు చేసింది. మళ్లీ అంతటి వేగం నాలుగేళ్ల తర్వాత కనిపించడం విశేషం. ఈ



నేపథ్యంలో బ్యూటీ మళ్లీ తెలుగులోనూ బిజీ అయ్యే అవకాశం ఉంది. అప్పట్లో తెలుగులో అవకాశాలు వచ్చిన రకరకాల కారణాలతో వాటిని తిరస్కరించింది. పెళ్లి చేసుకుని ఓ ఇంటిదవ్వాలన్నా ప్లాన్ లో భాగంగా సినిమాలు తగ్గించింది. కానీ మ్యారేజ్ విషయంలో తాను అనుకున్నది జరగలేదు. దీంతో కొంత గ్యాప్ తీసుకుని..కేవలం కోలీవుడ్ కే పరిమితమైంది. అయితే ఈసారి అలా గ్యాప్ తీసుకుంటే శాశ్వతంగా తీసుకోవాల్సి ఉంటుంది. అదే విషయాన్ని గమనించిన అమ్మడు మళ్లీ కెరీర్ ని స్పీడప్ చేసినట్లు తెలుస్తుంది. కెరీర్ ఇంకా ఐదేళ్లలో ముగిసే అవకాశం ఉంది. ఈ గ్యాప్ లో వీలైనన్ని సినిమాలు చేయాలన్నది అమ్మడి ప్లాన్ గా కనిపిస్తుంది. దీనిలో భాగంగానే వచ్చిన అవకాశాల్ని వదిలిపెట్టడం లేదు. తెలుగులో చిరంజీవి..బాలయ్య..వెంకటేష్..నాగార్జున లాంటి సీనియర్ హీరోలతో పనిచేసినా! త్రిష మరోసారి వాళ్ల సరసన నటించాలని అభిమానులు కోరుకుంటున్నారు. వాళ్లకి హీరోయిన్లు సెట్ అవ్వడం అన్నది కొంత ఇబ్బందికర పరిస్థితే. ఈ నేపథ్యంలో మరోసారి సీనియర్ హీరొాల సరసన ఛాన్స్ వస్తే మిస్ చేసుకునే అవకాశం లేదు.

## నితిన్ సినిమాపై డైరెక్టర్ సాలిడ్ ప్రామిస్.!



మన టాలీవుడ్ యూత్ స్టార్ నితిన్ తన రేంజ్ కం బ్యాక్ మళ్ళీ అందుకోవాలని అయితే ఫ్యాన్స్ ఎంతగానో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గతంలో కూడా ఇదే సమయంలో దర్శకుడు వెంకీ కుడుముల తో చేసిన "భీష్మ" చిత్రం నితిన్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ అండ్ కం బ్యాక్ గా నిలిచింది. అయితే హీరోయిన్ రష్మికా మళ్ళీ నితిన్ ఇదే దర్శకుడు వెంకీ కుడుముల కాంబినేషన్ లో రెండో సినిమా అనౌన్స్ చేయడంతో దానిపై క్రేజీ హైప్ సెట్ అయ్యింది. అయితే దీనిపై మాత్రం లేటెస్ట్ గా వెంకీ, నితిన్ ఫ్యాన్స్ కి మరోసారి సాలిడ్ ప్రామిస్ అందించాడు. డెఫినెట్ గా ఈ సినిమా కూడా వేరే లెవెల్లో ఉంటుంది. మీరు ఈ మెసేజ్ సేవ్ చేసి పెట్టుకోండి అంటూ బలంగా చెప్తున్నాడు. దీని బట్టి ఈ చిత్రంతో కూడా వారు మరో బ్లాక్ బస్టర్ కొడుతున్నాం అనే రేంజ్ నమ్మకంగా ఉన్నారని చెప్పొచ్చు. ఇక ఈ చిత్రానికి జీవి ప్రకాష్ సంగీతం అందించనుండగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్నారు.

## "అన్నీ మంచి శకునములే" శాటిలైట్ రైట్స్ డీటైల్స్ ఇవే!

టాలీవుడ్ యంగ్ హీరో సంతోష్ శోభన్, డైరెక్టర్ నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ అన్నీ మంచి శకునములే. ఈ చిత్రం మే 18, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. తాజాగా ఈ చిత్రం కి సంబంధించిన మరొక అప్డేట్ బయటికి వచ్చింది. ఈ చిత్రం కి సంబంధించిన శాటిలైట్ హక్కులను ప్రముఖ టీవీ ఛానల్ జీ తెలుగు సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. జీ తెలుగు మంచి ధరకు ఈ రైట్స్ ను దక్కించుకుంది. స్వప్న సినిమాస్ మరియు మిత్ర విందా మూవీస్ పతాకాల పై ప్రియాంక దత్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నాడు. మాళవిక నాయర్ ఈ చిత్రం లో హీరోయిన్ గా నటిస్తుంది. ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.




## ఫైనల్ గా బన్నీ ఫిక్స్ అయ్యేలా ఉన్నాడు

పుష్ప సినిమాతో దేశవ్యాప్తంగా ఫుల్ క్రేజ్ సంపాదించుకున్నాడు అల్లు అర్జున్. అందులో తన క్యారెక్టరైజేషన్ తో చాలా మంది అభిమానులను సంపాదించుకున్నాడు. అలాంటి సూపర్ డూపర్ హిట్ కొట్టిన అల్లు అర్జున్ తో ఆ భారీ చిత్రాన్ని నిర్మించేందుకు బాలీవుడ్ మూవీ మేకర్స్ ప్రయత్నాలు చేస్తున్నారు. 'ది ఇమ్మోర్టల్ అశ్వత్థామ' అనే చిత్రంలో హీరోగా బన్నీని తీసుకోవాలని ప్రయత్నిస్తున్నారట. ఈ మూవీకి జాతీయ అవార్డు గ్రహీత 'ఉరి' ఫేమ్ ఆదిత్య ధర్ దర్శకత్వం వహించనున్నారు. 'ది ఇమ్మోర్టల్ అశ్వత్థామ' స్టోరీ స్క్రీన్ ప్లేపై డైరెక్టర్ ఆదిత్య ధర్ దాదాపు ఐదేళ్లుగా పని చేస్తున్నాడు. ఈ మూవీని అత్యంత భారీ బడ్జెట్ తో అద్భుతమై వీఎఫ్ఎక్స్ తో లార్జర్ దెన్ లైఫ్ అనేలా తెరకెక్కించాలని అనుకుంటున్నారు ఆదిత్య. మహాభారత ఇతిహాసం నుండి రిఫరెన్సులు తీసుకుని కథపై విజువల్స్ పై వర్కవుట్ చేస్తున్నారు. మరణం లేని అశ్వత్థామను ఇందులో సూపర్ హీరోగా చూపించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాను ప్రొడ్యూస్ చేయడానికి జియో స్టూడియోస్ ముందుకు వచ్చింది. సూపర్ హీరో పాత్రలో అల్లు అర్జున్ ను తీసుకునేందుకు మూవీ మేకర్స్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ బడా ప్రాజెక్టుపై ఇప్పటికే పలు సార్లు అల్లు అర్జున్ తో చర్చలు జరిపారు దర్శక నిర్మాతలు. ప్రస్తుతానికి చర్చలు ప్రారంభ దశలోనే ఉన్నట్లు తెలుస్తోంది. మరికొన్ని సిట్టింగ్ ల తర్వాత బన్నీ నటిస్తాడా లేదా అనే విషయంపై క్లారిటీ రానుంది. ఈ మూవీని భారీ స్థాయిలో తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నారు దర్శకనిర్మాతలు. అద్భుతమైన గ్రాఫిక్స్ తో అత్యద్భుతంగా ఉండనున్నట్లు ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. అల్లు



అర్జున్ ఈ ప్రాజెక్ట్ ఓకే చేస్తే దీనిపై భారీ అంచనాలు నెలకొంటాయనడంలో సందేహం లేదు. బాలీవుడ్ తో పాటు సౌత్ ఇండియాలోనూ మంచి మార్కెట్ దక్కుతుంది. ప్రస్తుతం అల్లు అర్జున్ పుష్ప సెకండ్ పార్టు షూటింగ్ లో ఉన్నాడు. ఈ ఏడాది చివరి వరకు పుష్ప: ది రూల్ పైనే తన ఫోకస్ మొత్తం ఉండనుంది. ఆ తర్వాత త్రివిక్రమ్ తో ఓ సినిమా చేయనున్నాడు బన్నీ. సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్ లో ఓ సినిమాకు కమిట్ అయ్యాడు. తమిళ డైరెక్టర్ అట్లీతో చాలా రోజులుగా చర్చలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికైతే అట్లీతో ప్రాజెక్టు ఓకే కాలేదు.

## నిఖిల్ కి పోటీగా సాయితేజ్ తయారైనట్లే!

యంగ్ హీరోల్లో నిఖిల్ ది డిఫరెంట్ వే. నిఖిల్ అలా థింక్ చేయగలిగాడు కాబట్టే ఈ రోజు మార్కెట్ లో నిలబడగలిగాడు. ఓవైపు వారసుల నుంచి తీవ్రమైన పోటీ ఉన్నా..తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ అయిందంటే? కారణం అతనిలో ఇన్నోవేటివ్ ఐడియాలజీనే. సరిగ్గా నిఖిల్ కి అలాంటి ఐడియాలిజం ఉన్న దర్శకులు తోడవ్వడంతోనే ఇదంతా సాధ్యమైంది. నిఖిల్ తో పాటు..కొత్త దర్శకులు సక్సెస్ అయ్యారంటే? కారణం వాళ్లలో ఉన్న శృజనాత్మకత. హీరోలంతా మూస మార్గంలో వెళ్తుంటే నిఖిల్ తెలివైన వాళ్లని వెతికి పట్టుకుని సినిమాలు చేసి సక్సెస్ లు అందుకున్నాడు. నికిల్ తో పాటు పరిశ్రమకి వచ్చిన వారు చాలా మంది పెట్టెబేడ సర్దేసారు. నిఖిల్



ఒక్కడే ఇంకా మార్కెట్ లో నెంబర్ వన్ గా నిలబడ్డాడు. ఎంత మంది హీరోలొచ్చినా? నిఖిల్ కి పోటీ కానే కాదు అన్నది ఇప్పటివరకూ కొంత మంది లో ఉన్న అభిప్రాయం. అయితే నిఖిల్ కి పోటీగా ఇప్పుడో వారసుడు వచ్చినట్లే కనిపిస్తుంది. అతనే మెగా మేనల్లుడు సాయితేజ్. 'విరూపాక్ష'తో సాయితేజ్ తనలో కొత్త యాంగిల్ ని పరిచయం చేసాడు. ఈ మిస్టికల్ థ్రిల్లర్ బ్లాక్ బస్టర్ అవ్వడంతో? సాయితేజ్ పూర్తి స్థాయిలో డిఫరెంట్ వేలో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నాడు. మూస పద్ధతిని వదిలేసి ఇన్నోవేటివ్ స్టోరీల్లో నటించాలని ఆసక్తి చూపిస్తున్నాడు. కమర్శియల్ హీరోగా నిరూపించుకోవాలని చేసిన ప్రయత్నాలన్ని బెడిసి కొట్టాయి. డిఫరెంట్ గా చేసిన ఒక్క ప్రయత్నం ఊహించని ఫలితాన్ని అందించింది. ఈ సక్సెస్ తేజ్ చాలా మార్పులే తీసుకొచ్చింది. కొత్త కథల్ని... డిఫరెంట్ ఐడియాలతో వచ్చే యువతరాన్ని ప్రోత్సహించే దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. సాయితేజ్ తదుపరి సినిమా కూడా ఓ డిఫరెంట్ కాన్సెప్ట్ తోనే ఉంటుందని వినిపిస్తుంది. ఇదే వేడిలో వరుసగా మూడు నాలుగు సక్సెస్ లు అందుకుంటే? సాయితేజ్ రేంజ్ మారిపోతుంది. విరూపాక్ష ఇతర భాషల్లో కూడా రిలీజ్ అవుతుంది. అక్కడా విజయం సాధిస్తే ఆలోచనలో మరింత పరిణితి కనిపిస్తుంది. ఇలా జర్నీ మొదలైతే నిఖిల్ కి మెగా వారసుడు నుంచి గట్టి పోటీనే ఎదురవుతుంది.

## 'ఆదిపురుష్' ప్రమోషన్స్ కోసం భారీ ప్లానింగ్స్ ?




పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ నటించిన లేటెస్ట్ మూవీ ఆదిపురుష్. ఈ భారీ మైథలాజికల్ జానర్ మూవీలో ప్రభాస్ రాఘవగా అలానే కృతి సనన్ సీతగా నటిస్తుండగా సన్నీ సింగ్ లక్ష్మణుడి పాత్రలో నటిస్తున్నారు. లంకేష్ పాత్రలో సైఫ్ అలీ ఖాన్ నటిస్తున్న ఈ మూవీని ఓం రౌత్ తెరకెక్కించగా టి సిరీస్ ఫిలిమ్స్, రెట్రో ఫైల్స్ సంస్థలు గ్రాండ్ గా నిర్మించాయి. ఇప్పటికే రిలీజ్ అయిన ఈ మూవీ టీజర్, ట్రైలర్, సాంగ్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. పాన్ ఇండియన్ రేంజ్ లో తెరకెక్కిన ఆదిపురుష్ మూవీ ని పలు భాషల్లో గ్రాండ్ లెవెల్లో రిలీజ్ చేసేందుకు సిద్ధం అవుతోంది యూనిట్. అయితే లేటెస్ట్ బజ్ ప్రకారం అతి త్వరలో ఆదిపురుష్ ప్రమోషన్స్ ని భారీ లెవెల్లో నిర్వహించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. జూన్ మొదటి వారంలో ఆదిపురుష్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ని తిరుపతి లో గ్రాండ్ గా నిర్వహించనుండగా దేశంలోని పలు ఇతర ప్రధాన నగరాల్లో కూడా మూవీ ప్రమోషనల్ ఈవెంట్స్ ని నిర్వహించనున్నారట. మొత్తంగా అయితే తమ సినిమాని ఫ్యాన్స్ కి ఆడియన్స్ కి చేరువ చేసేందుకు ఆదిపురుష్ టీమ్ సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. కాగా ఈ మూవీని జూన్ 16న గ్రాండ్ గా విడుదల చేయనున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com